**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA

Telangana | సంపుటి:1, సంచిక:215 | volume::1, Issue:215 | బుధవారం 04 మార్చి 2026 పేజీలు : 8 వెల : 3.00


## గల్ఫ్ ఉద్రిక్తతలపై ఒమన్, కువైట్ నేతలతో మోదీ సంభాషణ



**-గల్ఫ్ ప్రాంత భద్రతపై చర్చ...**
**-భారతీయుల రక్షణకు ప్రాధాన్యం...**
**-దౌత్య మార్గాల ద్వారానే పరిష్కారం...**

**న్యూఢిల్లీ:** ఇరాన్, ఇజ్రాయెల్ అమెరికా మధ్య నెలకొన్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఒమన్ సుల్తాన్, కువైట్ యువరాజుతో దూరవాణి సంభాషణలు నిర్వహించారు. గల్ఫ్ ప్రాంతంలో కొనసాగుతున్న సంఘర్షణ, అక్కడి భారతీయుల భద్రత అంశాలపై చర్చించినట్లు ప్రధానమంత్రి కార్యాలయం వెల్లడించింది. కువైట్ యువరాజు సబా అల్ ఖలీద్ అల్ సబాతో ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడి గల్ఫ్ దేశాలపై జరుగుతున్న దాడులపై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాంతంలో శాంతి భద్రతలు నిలబెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై పరస్పరం అభిప్రాయాలు పంచుకున్నారు.ఒమన్ సుల్తాన్‌తోనూ ప్రధాని మోదీ సంభాషించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. గల్ఫ్ ప్రాంతంలో ఉన్న భారతీయుల రక్షణకు అత్యున్నత ప్రాధాన్యం ఇస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే సమస్యలకు పరిష్కారం సాధ్యమని భారత్ పునరుద్ఘాటించింది. ఇరుపక్షాలు సంయమనం పాటించి ఉద్రిక్తతలను తగ్గించాలని విదేశాంగ మంత్రిత్వ శాఖ కోరింది. పౌరుల భద్రత, ప్రాంతీయ స్థిరత్వం అత్యంత ముఖ్యమని స్పష్టం చేసింది.

## వైఎస్ జగన్‌ను ఆహ్వానించిన భట్టి విక్రమార్క



**-సూర్య విక్రమాదిత్య వివాహానికి ఆహ్వానం...**
**-మర్యాదపూర్వకంగా అందజేసిన పత్రిక...**
**-నూతన దంపతులకు ఆశీర్వాదం కోరిన భట్టి....**

**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిను భట్టి విక్రమార్క మల్లూ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 5వ తేదీన నిర్వహించనున్న తన కుమారుడు సూర్య విక్రమాదిత్య వివాహ వేడుకకు విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని ఆహ్వాన పత్రికను అందజేశారు. సమావేశం స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది. కుటుంబ వేడుకకు రాజకీయ నాయకులు హాజరై ఆశీర్వదించాలని భట్టి విక్రమార్క కోరినట్లు సమాచారం. వివాహ వేడుకకు పలువురు ప్రముఖులు హాజరవనున్నట్లు తెలిసింది. నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఆశీస్సులు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా పరస్పర శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. రాజకీయ విభేదాలకు అతీతంగా వ్యక్తిగత సందర్భాల్లో పరస్పర గౌరవం కొనసాగుతుందని ఈ సమావేశం ద్వారా వెల్లడైంది.

## అర్హులందరికీ సంక్షేమం నిర్బంధంగా చేరాలి



**హైదరాబాద్:** రాష్ట్రవ్యాప్తంగా సంక్షేమ పథకాలు నిజమైన అర్హులందరికీ ఎలాంటి మినహాయింపులు లేకుండా చేరాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కలెక్టర్ల సమావేశంలో మాట్లాడిన ఆయన, ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకం లక్ష్యిత లబ్ధిదారుల వద్దకు చేరడమే అధికార యంత్రాంగం ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో నిర్వహించే సమావేశాల్లో ప్రతి పథకం ద్వారా లభించే ప్రయోజనాలను ప్రజలకు స్పష్టంగా వివరించాలని సూచించారు. రేషన్ కార్డులు, సన్న బియ్యం సరఫరా, ఇందిరమ్మ ఇళ్లు, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి కీలక పథకాల అమలుపై లబ్ధిదారుల అభిప్రాయాలను సేకరించాలని ఆదేశించారు. ప్రభుత్వ చర్యలపై ప్రజల్లో స్పష్టత ఉండేలా పారదర్శక వ్యవస్థను అమలు చేయాలని అన్నారు. లబ్ధిదారుల నుంచి వచ్చే సూచనలు, ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. విద్యా రంగంలో చేపడుతున్న సంస్కరణలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల నాణ్యతను పెంచేందుకు, ఉపాధ్యాయ శిక్షణను బలోపేతం చేయాలని సూచించారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రులను సమీప వైద్య కళాశాలలతో అనుసంధానం చేసి మెరుగైన వైద్య సేవలు అందేలా చేయాలని ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉన్న ఆరోగ్య సేవలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలులో పాల్గొనే సంస్థలకు నెలసరి బిల్లులు సమయానికి చెల్లించాలని స్పష్టం చేశారు. ఆహార నాణ్యత, పిల్లల ఆరోగ్య భద్రతపై రాజీ ఉండకూడదని అన్నారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు ప్రజాప్రతినిధులు 99 రోజుల కార్యాచరణలో చురుకుగా పాల్గొని ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. సమన్వయం, పర్యవేక్షణ, పారదర్శకత కలిసొస్తేనే సంక్షేమ కార్యక్రమాలు ఫలవంతమవుతాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## వైద్య విద్యార్థులకు ఆర్థిక సాయం హరీశ్ రావు ప్రశంసలు



**హైదరాబాద్:** ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేపట్టిన దాతృత్వ కార్యక్రమాన్ని మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు ప్రశంసించారు. బీఎల్ఆర్ దాతృత్వ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య విద్యార్థులకు ఆర్థిక సాయం చెక్కులు అందజేసినట్లు తెలిపారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలోనే 122 మంది వైద్య విద్యార్థులు ఈ సహాయాన్ని పొందినట్లు పేర్కొన్నారు. వైద్యులుగా ఎదగాలనే ఆశయంతో చదువుతున్న ప్రతిభావంతులైన యువతకు చేయూతనివ్వడం దాతృత్వం మాత్రమే కాకుండా ప్రజా ఆరోగ్య వ్యవస్థ భవిష్యత్తుపై పెట్టుబడిగా భావించాలని హరీశ్ రావు అన్నారు. ఆర్థిక ఇబ్బందులతో చదువులు ఆగిపోకుండా ఉండేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతోందని పేర్కొన్నారు. అర్హులైన, వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా సమాజంలో సమాన అవకాశాలు కల్పించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. విద్య, ఆరోగ్య రంగాల్లో పెట్టుబడులు పెడితేనే రాష్ట్రం సమగ్రాభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో తెలంగాణలో ప్రతి జిల్లాలో వైద్య కళాశాలల స్థాపనతో “తెల్ల కోటు విప్లవం” చోటుచేసుకుందని హరీశ్ రావు గుర్తుచేశారు. వైద్య విద్య విస్తరణతో ప్రజా ఆరోగ్య రంగం మరింత బలోపేతమైందని పేర్కొన్నారు.

## స్వదేశానికి 149 మంది భారతీయులు



**న్యూఢిల్లీ:** మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల కారణంగా దుబాయ్‌లో చిక్కుకుపోయిన 149 మంది భారతీయులను ప్రభుత్వ రంగ విమానయాన సంస్థ సురక్షితంగా స్వదేశానికి తీసుకొచ్చింది. ప్రత్యేక చర్యలో భాగంగా నడిపిన విమానం మంగళవారం ఉదయం 10 గంటల 58 నిమిషాలకు ఢిల్లీ విమానాశ్రయంలో సురక్షితంగా దిగినట్లు సంస్థ ఒక ప్రకటనలో వెల్లడించింది.ఇదే ప్రత్యేక చర్యలో భాగంగా అంతకుముందు మరో విమానం కూడా ఢిల్లీకి చేరుకుంది. ఆ విమానంలో దుబాయ్‌లో చిక్కుకుపోయిన ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్‌కు చెందిన 143 మంది పైలట్లు, సిబ్బందిని సురక్షితంగా తరలించారు. వారంతా సురక్షితంగా తిరిగి రావడంతో కుటుంబ సభ్యులు, సంస్థ యాజమాన్యం ఊపిరి పీల్చుకుంది. ఈ ప్రత్యేక విమానాలను నడిపేందుకు తమ నిర్వహణ నియంత్రణ కేంద్రం, ఇతర సహాయక బృందాలు రాత్రింబవళ్లు పనిచేశాయని సంస్థ వెల్లడించింది. అసాధారణ పరిస్థితుల్లోనూ తరలింపు ప్రక్రియను విజయవంతం చేసేందుకు సంబంధిత అధికారులతో నిరంతరం సమన్వయం కొనసాగించినట్లు తెలిపింది. ప్రయాణికులు, సిబ్బంది భద్రతే తమకు అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేసింది. అవసరమైన అనుమతులు లభించిన వెంటనే మరిన్ని విమానాలను నడిపేందుకు సిద్ధంగా ఉన్నట్లు సంస్థ వెల్లడించింది.

## జమ్మూ కాశ్మీర్‌లో భద్రతా పరిస్థితుల సమీక్ష



**న్యూఢిల్లీ:** జమ్మూ కాశ్మీర్‌లో భద్రతా పరిస్థితులపై వైట్ నైట్ కార్ప్స్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ జనరల్ పి.కె. మిశ్రా కిష్త్వార్ ప్రాంతంలో సైనికులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సైనికులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా, చురుకుగా, లక్ష్యంపై కేంద్రీకృతంగా ఉండాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు కౌంటర్ ఇన్‌సర్జెన్సీ దళం డెల్టా కమాండర్ మేజర్ జనరల్ అజయ్ సింగ్ దబాస్ కూడా పాల్గొన్నారు. ప్రస్తుత భద్రతా పరిస్థితులను సమగ్రంగా సమీక్షించిన వారు, తీవ్రవాద వ్యతిరేక చర్యలను మరింత ముమ్మరం చేయాలని సూచించారు. సరిహద్దు ప్రాంతాల్లో చొరబాట్లను అడ్డుకునేందుకు గస్తీ చర్యలు బలోపేతం చేయాలని ఆదేశించారు. సైనికులు కఠిన పరిస్థితుల్లోనూ అత్యంత వృత్తి నైపుణ్యంతో విధులు నిర్వర్తిస్తున్నారని లెఫ్టినెంట్ జనరల్ మిశ్రా ప్రశంసించారు. ప్రజల భద్రతే తమకు ప్రథమ ప్రాధాన్యమని, ఏ పరిస్థితినైనా సమర్థంగా ఎదుర్కొనే సామర్థ్యం దళాలకు ఉందని ఆయన పేర్కొన్నారు. భద్రతా బలగాల సమన్వయం, నిరంతర పర్యవేక్షణ వల్ల ప్రాంతంలో శాంతి భద్రతలు కాపాడబడుతున్నాయని అధికారులు తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా అప్రమత్తత తగ్గకుండా చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# పశు వధ శాల పై చర్యలకు పిర్యాదు



**జహీరాబాద్, మార్చి 3 (మన వార్త):** అక్రమంగా కొనసాగుతున్న పశు వధ శాల పై చర్యలు తీసుకోవాలని మల్గి గ్రామ ప్రజలు సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు రాత పూర్వక పిర్యాదు చేశారు. జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం మల్గి గ్రామ శివారులో అక్రమ పశు వధ శాల కొనసాగుతున్నదని, దీనివల్ల వాతావరణ కాలుష్యంతో పాటు, వధ శాల ద్వారా వచ్చే దుర్గంధం తో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని కలెక్టర్ కు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పశు వధ శాల తో కుక్కలు విజృంభిస్తున్నాయి, చిన్న పిల్లలు, వృద్ధులు భయ భ్రాంతులకు గురికావడమే కాకుండా, వాతావరణ కాలుష్యంతో అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే పశు వధ శాలను నిషేధించి, గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల నుండి కాపాడాలని వారు కోరారు.

# రాయపోల్ మండలంలో ఘనంగా హోలీ సంబురాలు



**రాయపోల్, మార్చి 03 మన వార్త:.** కాముని పున్నమి పురస్కరించుకొని సోమవారం రాత్రి సిద్ధిపేట జిల్లా రాయపోల్ మండలంలోని ఆయా గ్రామాల కూడళ్ళ వద్ద కాముని దహనం నిర్వహించారు. మంగళవారం ఉదయం నుంచే హోలీ సంబురాలు ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు, యవతీ యువకులు, పెద్దలు రంగుల్లో మునిగి తేలారు. రంగులను ఒకరిపై ఒకరు చల్లుకుంటూ కేరింతలు కొట్టారు.మండలంలోని వీరారెడ్డి పల్లి గ్రామంలో గ్రామ యువకులు హోలీ సంబురాలు యువత కేరింతల మద్య ఘనంగా జరుపుకున్నారు.గ్రామ సర్పంచ్ రొయ్యల సుగుణ శ్రీనివాస్.నాయకులు డిలర్ శ్రీనివాస్.గ్రామ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో చిన్నారులు.యువకులు.ప్రజలు హోరీ సంబురాలు మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు.

# పాములపర్తి విద్యానగర్ కాలనీ చిన్నారుల ఘనంగా హోలీ




**సిద్దిపేట జిల్లా, మార్చి 3, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండల్ హోలీ పండుగ సందర్భంగా పాములపర్తి విద్యానగర్ చిన్నారులు హోలీ సంబరాలుఘనంగాజరుపుకున్నారు.ఈ సందర్భంగా హోలీ శుభాకాంక్షలు చెబుతూ చిన్నపిల్లలుచాలాసంతోషంగా ఉందిఅనివాళ్లచిట్టిపొట్టిమాటలతోముచ్చట్లతో,ములుగుమోక్షిత్,ములగు మన్విక్ ,ములుగు అనన్య, ములుగు వైష్ణవి, మొద్దు లీనా, మొద్దు నిత్య, మలుగు మహతి, ఈ హోలీ పండుగ మాకు చాలా ఆనందంగా ఉంది అని తెలిపారు.

# కల్మషం లేకుండా పనిచేస్తే గుర్తింపు అనేది లభిస్తుంది

**-అంకితభావంతో పనిచేస్తే అందరి మన్ననలు పొందుతారు...**

**-మధిర ఎంఈఓ సన్మాన సభలో మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ ...**

**మధిర మార్చి 3( మన వార్త ):**విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తే తప్పనిసరిగా గుర్తింపు లభిస్తుందని మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ గౌరవ సలహాదారులు అట్లూరి సాంబి రెడ్డి, కొంగర మురళి, మిరియాల శ్రీనివాసరావు రావిరాల శశి కుమార్ మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు మక్కెన నాగేశ్వరరావు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాగి బాలస్వామి చేకూరి వినోద్ అన్నారు. మధిర మండల విద్యాశాఖ అధికారిగా పనిచేసి పదవీ విరమణ పొందిన వై ప్రభాకర్ సన్మాన సభ మంగళవారం దెందుకూరు శ్రీరస్తు కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 13 సంవత్సరాలుగా మండల విద్యాశాఖ అధికారిగా వై ప్రభాకర్ పనిచేసి విద్యా రంగానికి ఎనలేని సేవలు అందించాలని వారు కొనియాడారు. రాజకీయ చైతన్యం, ప్రశ్నించే తత్వం కలిగిన, ఉద్యమాల పోరుగడ్డ అయిన మధిరలో అనేక సంవత్సరాలు ఎంఈఓ గా పని చేయటం ప్రభాకర్ సమయస్ఫూర్తిని వాళ్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ప్రెస్ క్లబ్ కోశాధికారి పల్లపోతు ప్రసాదరావు ఉపాధ్యక్షులు సుంకర సీతారాం, తాళ్లూరి అప్పారావు, ఏబీఎన్ గణేష్, నవీన్, శ్యామ్, రమేష్, రామారావు, తదితరులు పాల్గొన్నారు.



# అక్కన్నపేటలో అజంతా రాయలసీమ ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆపాలి...



**రామాయంపేట మార్చి 3 ( మన వార్త ప్రతినిధి)** మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంలోని రామాయంపేట మండలం అక్కన్నపేట రైల్వే స్టేషన్లో అజంతా ఎక్స్ ప్రెస్, మరియు రాయలసీమ ఎక్స్ ప్రెస్, రైలను ఆపాలని సౌత్ సెంట్రల్ జనరల్ మేనేజర్ ను మెదక్ ఎంపీ రఘు నందన్ రావు విజ్ఞప్తి చేశారు, సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ ను మెదక్ ఎంపీ రఘునందన్ రావు మర్యాదపూర్వకంగా కలిసి పార్లమెంటు పరిధిలో కొనసాగుతున్న పలు రైల్వే అభివృద్ధి ప్రాజెక్టులపై విస్తృతంగా చర్చించారు, అదేవిధంగా అక్కన్నపేట రైల్వే స్టేషన్లో అజంతా ఎక్స్ ప్రెస్, మరియు రాయలసీమ ఎక్స్ ప్రెస్, రైళ్లను ఆపాలని ఆయన విజ్ఞప్తి చేశారు, సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ రఘునందన్ రావు కోరిక మేరకు రెండు ఎక్స్ ప్రెస్ రైళ్లను ఆపేందుకు సానుకూలంగా స్పందించినట్లు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు తెలిపారు, మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రత్యేక చొరవ తీసుకొని జీఎంను కలిసి విజ్ఞప్తి చేయడం జరిగిందని కూడా అక్కన్నపేట రైల్వే స్టేషన్లో రెండు రైళ్లు ఆగితే ఈ ప్రాంత ప్రజలకు ఎంతో అనుకూలంగా ఉంటుందని ఆయన అన్నారు సౌత్ సెంట్రల్ జనరల్ మేనేజర్ ని కలిసిన రఘునందన్ రావు అక్కన్నపేటలో రైళ్లను ఆపేందుకు విజ్ఞప్తి చేసినందుకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జిల్లా ప్రజలకు,పోలీసు అధికారులకు,సిబ్బందికి హోలీ పండుగ శుభాకాంక్షలు

**-జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా హోలీ వేడుకలు...**

**-అధికారులు,సిబ్బందిలో స్టెప్పులతో ఉత్సాహాన్ని నింపిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే...**

**రాజన్న సిరిసిల్ల మార్చి03 (మన వార్త )**జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో హోలీ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించారు.జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో పోలీస్ అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని, పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంతోషంగా వేడుకలను జరుపుకున్నారు. ఈసందర్భంగా ఎస్పీ జిల్లా ప్రజలందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ,హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం,ఐక్యత,కోత్త ఉత్సాహం, వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.పోలీసు కుటుంబంలో స్నేహభావం, ఐక్యత మరింత బలపడేలా ఈ వేడుకలు నిర్వహించబడినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో డిఎస్పీ నాగేంద్రచారి, సి.ఐ లు,ఆర్.ఐ లు, ఎస్.ఐ లు,సిబ్బంది పాల్గొన్నారు.



# బీజేవైఎం రాష్ట్ర నేత నందనం విష్ణు దత్త్, జన్మదిన వేడుకలు



**శేరిలింగంపల్లి, మార్చ్ 03,(వన వార్త ప్రతినిధి)**శేరిలింగంపల్లి నియోజకవర్గం రాజకీయ వర్గాల్లో ఉత్సాహాన్ని నింపుతూ బిజెపి పార్టీ బీజేవైఎం రాష్ట్ర నేత నందనం విష్ణు దత్త్, జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. హఫీజ్ పెట్ డివిజన్ హుడా కాలనీ లోని ఆయన నివాసం వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వేడుకలకు కేరాఫ్ అడ్రెస్‌గా మారింది. ఉదయం నుంచే నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.వేదికను, ఫ్లెక్సీలు, పుష్పాలతో అలంకరించి ఉత్సాహభరిత వాతావరణాన్ని సృష్టించారు. కార్యక్రమంలో భాగంగా నందనం విష్ణు, కేక్ కట్ చేసి, అభిమానుల మధ్య ఆనందాన్ని పంచుకున్నారు. పలువురు బిజెపి సీనియర్ నాయకులు, బీజేవైఎం యువ నాయకులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. యువతలో జాతీయ భావజాలం పెంపొందించేందుకు, పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషిని వారు ప్రశంసించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, శేరిలింగంపల్లి ప్రాంతంలో పార్టీ విస్తరణకు నందనం విష్ణు, కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నిరంతరం స్పందిస్తూ యువతకు మార్గనిర్దేశం చేస్తున్న ఆయన సేవా కార్యక్రమాలు ఆదర్శనీయమని తెలిపారు.చిరకాల మిత్రుడైన నందనం విష్ణుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడానికి పత్రిక విలేకరుడు రాజా రవి, ఆయనతో పాటు పత్రికా మిత్రులు సురభి వెంకటేశ్వరరావు, అనిల్ ముదిరాజ్, మల్లాని అశోక్, కర్ర బాబు, పాల్గొని ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. వేడుకల్లో భాగంగా అభిమానులకు మిఠాయిలు పంపిణీ చేయగా, స్థానిక ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మొత్తంగా ఈ జన్మదిన వేడుకలు రాజకీయ, సామాజిక వర్గాల సమక్షంలో ఉత్సాహంగా, ఆత్మీయంగా, ఘనంగా నిర్వహించబడటంతో శేరిలింగంపల్లి ప్రాంతంలో ప్రత్యేక చర్చకు దారి తీసాయి..

# హోలీ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్...



**వేములవాడ మార్చి 03 (మన వార్త )**రంగుల పండుగగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే హోలీ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.. మంగళవారం వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హోలీ వేడుకల్లో పాల్గొన్నారు..వారు మాట్లాడుతూ హోలీ పండుగ సాంప్రదాయాలు మన సంస్కృతిలో ఐక్యత, సౌభ్రాతృత్వం, ఆనందాన్ని ప్రతిబింబిస్తాయని ఆయన పేర్కొన్నారు.హోలీ అనేది చెడుపై మేలుకు గెలుపును సూచించే పర్వదినమని, ఈ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, సుఖశాంతులు నింపాలని విప్‌ఆకాంక్షించారు. రంగులతో ఒకరినొకరు ఆహ్వానించుకుంటూ స్నేహభావాన్ని పంచుకునే ఈ వేడుక సమాజంలో సామరస్యాన్ని పెంపొందిస్తుందని అన్నారు..హోలీ కంటే ఒక రోజు ముందు మన ప్రాంతంలో కామ దహనం పురాణాల ప్రకారం హోలీక అనే రాక్షసి మరణించడం వలన పలు ప్రాంతంలో హోలీకా దహనమని మన ప్రాంతంలో కామ దహనం ను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు..ప్రజలు సురక్షితంగా, పర్యావరణహితంగా హోలీ వేడుకలను జరుపుకోవాలని సూచించారు.

# పెబ్బేరు ప్రాథమిక ఆసుపత్రిలో డాక్టర్ల కొరత -రోగులకు తీవ్ర ఇబ్బందులు




**పెబ్బేరు.మార్చి03( మన వార్త ప్రతినిధి)**వనపర్తి జిల్లా పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల కొరత తీవ్రంగా వేధిస్తుంది. స్థానిక ప్రజలకు అత్యంత కీలకమైన ఈ ఆసుపత్రిలో తగినంత మంది వైద్యులు లేకపోవడంతో రోగులు ఇబ్బందులు పడుతున్నారు. పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండు మెడికల్ ఆఫీసులకు కాను రెండు ఖాళీగా ఉన్నాయి. పెబ్బేరు బి సెంటర్ కేంద్ర డాక్టర్ లేదా చెలిమిళ్ళ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ తాత్కాలిక పద్ధతిలో ప్రస్తుతం ఈ ఆసుపత్రిలో కేవలం ఒక వైద్యుడు సేవలందిస్తున్నారు. జాతీయ రహదారి మండల కేంద్రం గుండా వెళుతున్నడంతో ప్రతినిత్యం అనేక ప్రమాదాలు జరుగుతూ ఉంటాయి. దీంతో కచ్చితంగా ఈ ఆసుపత్రిలో డాక్టర్లు ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అయితే రోజుకు ఇన్‌పేషెంట్లు (IP) చేరుతుండగా, 20 గ్రామాల ప్రజలు వైద్య సేవల కోసం ఈ కేంద్రంపై ఆధారపడుతున్నారు. సిబ్బంది కొరత కారణంగా రోగులకు సమయానికి సరైన చికిత్స అందడం కష్టంగా మారుతోంది.వైద్యులు పరిమిత సంఖ్యలో ఉండటంతో అత్యవసర కేసులు, ప్రసూతి సేవలు, దీర్ఘకాలిక రోగుల చికిత్స వంటి అంశాల్లో ఒత్తిడి పెరుగుతోంది. కొన్ని సందర్భాల్లో రోగులను జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. దీనివల్ల పేద, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అదనపు ప్రయాణ భారమూ, ఆర్థిక భారం పడుతోంది.సమయాభావం వల్ల ఆక్సిడెంటల్ కేసులు వనపర్తికి తరలిస్తుంటే మార్గమధ్యంలోనే అనేకమంది చనిపోతున్నారు. దీని నివారించుటకు ఆసుపత్రిలో మందులతో పాటు డాక్టర్లు కూడా నిరంతరం ఉండాలి.స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు పలుమార్లు అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినప్పటికీ, ఇంకా పూర్తి స్థాయి వైద్య సిబ్బంది నియామకం జరగలేదు. డాక్టర్ల ఖాళీలను తక్షణమే భర్తీ చేసి, అవసరమైన సిబ్బందిని నియమించాలని ప్రజలు కోరుతున్నారు.ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ల సంఖ్య పెంచాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# హోలీ వేడుకల్లో పాల్గొన్న భువనగిరి ఎమ్మెల్యే...



**-కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 03** రంగు రంగుల పండుగగా ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే హోలీ పండుగను పురస్కరించుకుని మంగళవారం రోజు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి నియోజకవర్గ ప్రజలకు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోలీ పండుగ సాంప్రదాయాలు మన సంస్కృతిలో ఉన్న ఐక్యత , సౌభ్రాతృత్వం , ఆనందాన్ని ప్రతి బింబిస్తాయని ఆయన పేర్కొన్నారు. హోలీ అనేది చెడుపై గెలుపును సూచించే పర్వ దినమని , ఈ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందాన్ని , సుఖ శాంతులను నింపాలని కుంభం అనిల్ కుమార్ ఆకాంక్షించారు. రంగులతో ఒకరినొకరు ఆహ్వానించుకుంటూ స్నేహ భావాన్ని పంచుకునే ఈ వేడుక సమాజంలోని సామరస్యాన్ని పెంపొందిస్తుందని అన్నారు.హోలీ కంటే ఒక రోజు ముందు మన ప్రాంతంలో ఉన్న కాముని కంతలో కామ దహనం చేయడం పురాణాల ప్రకారం హోలీక అనే రాక్షసి మరణించడం వలన పలు ప్రాంతంలో హోలీకా దహనమని మన ప్రాంతంలో కామ దహనం ను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. ప్రజలు సురక్షితంగా , పర్యావరణహితంగా ఉన్న సాధారణ రంగులను చల్లుకొని హోలీ వేడుకలను జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి , భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగేళ్లపల్లి శ్రీవాణి , వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల , 35 వార్డుల కౌన్సిలర్ లు పాల్గొనడం జరిగింది.

# మెహందీ డిజైనింగ్ పై సర్టిఫికెట్ కోర్స్ ప్రారంభం




**- ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో....**

**మన వార్త/ గంభీరావుపేట ప్రతినిధి మార్చి 3** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో బిఏ,బీకాం, బీఎస్సీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినులకు ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్ అసిస్టెంట్ ప్రొఫెసర్.వి. వాణి మేడం వారి ఆధ్వర్యంలో, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డాక్టర్. వి. విజయలక్ష్మి వారి అధ్యక్షతన మెహందీ డిజైనింగ్ పై సర్టిఫికెట్ కోర్సును ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మెహందీ డిజైనింగ్ నేర్చుకోవడం వల్ల మీ యొక్క చదువుతోపాటు డబ్బులు సంపాదించి మీ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉండటానికి ఉపయోగపడుతుందని, డిగ్రీ అయిపోయిన తర్వాత మీకు బతుకుపై భరోసా నింపుటలో ఈ శిక్షణ మీకు ఎంతగానో సహకరిస్తుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి ఎన్ ఎస్ ఎస్ పి ఓ. పాక ధర్మపురి, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్. శ్రావణ్, స్కాలర్షిప్ కోఆర్డినేటర్ డాక్టర్. ఎన్ ఆదివిష్ణు, డాక్టర్.కే.వీ.బిక్షమయ్య, మనోహర్, కృష్ణ ప్రసాద్, మహేష్, జగన్నాథం,భార్గవి, దీపిక, రవీందర్, రమ్య, తదితర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## వెంకన్న కాలనీలో 39 లక్షల సీసీ రోడ్ల పనులకు శ్రీకారం

**-మల్కాజిగిరి ఇంచార్జ్ మైనంపల్లి హనుమంతరావు ఫాలోఅప్‌తో వేగవంతమైన ఆమోదాలు...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్చి 3 మన వార్త :** అల్వాల్ కొంపల్లి ప్రధాన రహదారిని అనుసంధానించే కీలక ప్రాంతమైన వెంకన్న కాలనీలో అభివృద్ధి పనులు ఊపందుకున్నాయి. రోడ్డు నంబర్లు 2, 3, 5లో సుమారు 39 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఘనంగా శ్రీకారం చుట్టారు. ఈ పనులను రాజ్ జితేందర్ నాథ్, మాజీ కార్పొరేటర్, మచ్చ బొల్లారం డివిజన్ ఇంచార్జ్ 190 & 191 ప్రారంభించారు.పూర్తిగా నివాసితులతో నిండిన ఈ కాలనీ చాలా కాలంగా రహదారి సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటూ వస్తోంది. ముఖ్యంగా వర్షాకాలంలో రోడ్లు దెబ్బతిని గుంతలు ఏర్పడడం, నీరు నిల్వ ఉండటం వలన వాహనదారులు, పాదచారులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యేవారు. తాజా ఆమోదాలతో పనులు ప్రారంభం కావడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీ పార్క్‌ను కూడా పరిశీలించారు. పార్క్ అభివృద్ధి పనులపై నివాసితులతో చర్చించి, పచ్చదనం పెంపు, వాకింగ్ ట్రాక్ మరమ్మతులు, లైటింగ్ సదుపాయాల మెరుగుదల వంటి అంశాలను దశలవారీగా అమలు చేస్తామని హామీఇచ్చారు.పనులకు అవసరమైన పరిపాలనా ఆమోదాలు త్వరితగతిన లభించడంలో మల్కాజిగిరి ఇంచార్జ్ మైనంపల్లి హన్మంతరావు నిరంతర మార్గదర్శకత్వం, సూచనలు కీలకమని నాయకులు పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని ఆయన సూచిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఏ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం స్థానికుల విజ్ఞప్తి మేరకు సాయి సూర్య ఎన్‌క్లేవ్, సాయి రెడ్డి నగర్ ప్రాంతాలను సందర్శించి పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల పనులను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో కూడా త్వరలోనే అవసరమైన అనుమతులు సాధించి పనులు ప్రారంభించేందుకు కృషి చేస్తామనితెలిపారు.వెంకన్న కాలనీలో చేపట్టిన ఈ సీసీ రోడ్ల పనులు పూర్తయితే రవాణా సౌలభ్యం మెరుగుపడటమే కాకుండా,అల్వాల్ కొంపల్లి మార్గంలో ట్రాఫిక్ ఒత్తిడి కూడా కొంతవరకు తగ్గే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. అభివృద్ధి కార్యక్రమాలు ఇదే వేగంతో కొనసాగాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు.



## అల్వాల్‌లో హోలీ సంబరాలు ఘనంగా...

**-రంగదామా నగర్‌లోని కిష్టమ్మ ఎంక్లేవ్‌లో చిన్నారుల సందడి...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మార్చి 3 మన వార్త :** అల్వాల్ పరిధిలోని రంగదామా నగర్‌లో ఉన్న కిష్టమ్మ ఎంక్లేవ్‌లో హోలీ పండుగ సంబరాలు ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి. కాలనీ చిన్నారులు రంగుల హోలీని ఆనందోత్సాహాలతో జరుపుకుని పండుగకు ప్రత్యేక వాతావరణాన్ని తీసుకొచ్చారు. ఉదయం నుంచే పిల్లలు రంగు రంగుల గులాల్‌లతో ఒకరిపై ఒకరు చల్లి, నీటి తుపాకులతో సరదాగా ఆటలాడుతూ సందడి చేశారు. చిన్నారుల నవ్వులు, కేరింతలు కాలనీలో మార్మోగాయి. పండుగ సంబరాల్లో అమ్మాయిలు, అబ్బాయిలు సమానంగా పాల్గొని స్నేహభావాన్ని చాటుకున్నారు.కాలనీ పెద్దలు కూడా ఈ వేడుకలో భాగస్వాములై పిల్లలను ప్రోత్సహించారు. సురక్షితంగా హోలీ జరుపుకోవాలని సూచనలు ఇస్తూ, సహజ రంగులను మాత్రమే ఉపయోగించాలని అవగాహన కల్పించారు. కొందరు నివాసితులు పిల్లలకు స్వీట్లు, చాక్లెట్లు పంచి ఆనందాన్ని రెట్టింపు చేశారు. హర్షోల్లాస వాతావరణంలో జరిగిన ఈ వేడుక స్థానికులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సామరస్యానికి, స్నేహానికి ప్రతీకగా భావించే హోలీ పండుగను కిష్టమ్మ ఎంక్లేవ్ వాసులు సంతోషంగా, శాంతియుతంగా జరుపుకోవడం గమనార్హం.పండుగ సందర్భంగా చిన్నారుల ఆనంద కేరింతలతో కిష్టమ్మ ఎంక్లేవ్ మొత్తం రంగుల మయం అయింది. కాలనీలో ఐక్యతను పెంపొందించేలా జరిగిన ఈ వేడుక అందరి మన్ననలు పొందింది.



## హోలీ పండుగ సంబరాలు



**మన వార్త ప్రతినిధి మార్చి 3** గంభీరావుపేట మండల కేంద్రంలో హోలీ పండుగ ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా వార్డు సభ్యులు గ్రామ ప్రజలు రంగురంగుల హోలీ పండుగ జరుపుకున్నారు గ్రామ పురోహితులు రాజు పంతులుగారు వార్డు సభ్యులు బిజెపి నాయకులు టిఆర్ఎస్ నాయకులు అందరూ కలిసి ఆనందంగా హోలీ పండుగ జరుపుకున్నారు

## చంద్రగ్రహణం సందర్భంగా స్వర్ణగిరి ఆలయం మూసివేత...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 03** భూలోక వైకుంఠంగా ప్రసిద్ధిగాంచిన యాదాద్రి తిరుమల తిరుపతి దేవస్థానం స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో మంగళ వారం నాడు సంభవించిన కేతు గ్రహ గ్రస్త చంద్ర గ్రహణం సందర్భంగా ఆలయ నియమావళి ప్రకారం ప్రత్యేక చర్యలు తీసుకోబడినవి. ఉదయం త్రికాల ఆరాధనలు , నిత్య పూజలు , నివేదనలు సమగ్రంగా నిర్వహించుకొని ఉదయం 8 గంటలకు ఆలయ కవాట బంధనం (ఆలయ తలుపుల మూసివేత) నిర్వహించబడినది. అనంతరం తేదీ 04 బుధవారం 2026 నాడు ఆలయ శుద్ధి కార్యక్రమాలు , పుణ్యా హవచనం , సంప్రోక్షణాది వైదిక క్రతువులు శాస్త్రోక్తంగా నిర్వహించబడనున్నాయి. సమస్త కార్యక్రమాలు పూర్తి అయిన అనంతరం మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాల నుండి భక్తులకు శ్రీ వారి దర్శన భాగ్యం కల్పించ బడును. భక్తులు ఈ విషయాన్ని గమనించి దేవస్థానం సూచనలను పాటించి సహకరించవలసిందిగా ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు , ఉద్యోగ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హోలీ వేడుకల్లో పాల్గొన్న టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య



**ఎల్లారెడ్డిపేట మార్చి:03 (మన వార్తా ప్రతినిధి )**హోలీ పండగ వేడుకల సందర్భంగా జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ఎల్లారెడ్డిపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎలగందుల నర్సింలు,ఉప సర్పంచ్ బంధారపు బాల్ రెడ్డి,రెడ్డి సంగం జిల్లా అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి, వార్డు సభ్యులు రామచంద్రం, సింగల్ విండో మాజీ డైరెక్టర్ నేవూరి వెంకట నరసింహారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామ్ రెడ్డి, వంగ గిరిధర్ రెడ్డి, నరసయ్య,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిన్ని బాబు, యాదవ సంఘం అధ్యక్షులు మండే శ్రీనివాస్ యాదవ్, బిజెపి పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా కౌన్సిల్ నెంబర్ సందుపట్ల లక్ష్మారెడ్డి, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎడ్ల సందీప్, సీనియర్ నాయకులు పందిర్ల పరశురామ్ గౌడ్, గాండ్ల ఆంజనేయులు, తదితరులు పాల్గొని రంగులు అద్దుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఇట్టి హోలీ కార్యక్రమంలో పాల్గొని రంగులు జల్లుకుంటూ అందరి ఇండ్లలో సుఖ సంతోషాలతో ఉండాలని పాడిపంట చల్లగా ఉండాలని అందరూ కలిసి హోలీ పండగ సంబరాలను జరుపుకున్నారు

## చంద్రగ్రహణం సందర్భంగా యాదగిరిగుట్ట ఆలయం మూసివేత...



**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 03** సంపూర్ణ చంద్ర గ్రహణాన్ని పురస్కరించుకొని తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయాన్ని మూసివేసిన ఆలయ అధికారులు అర్చకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తేదీ 4 2026 బుధవారం రోజున ఉదయం 3 గంటలకు ఆలయమును తెరిచి సంప్రోక్షణ , ఆలయశుద్ధి వంటి కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం స్వామివారి నిత్యకైంకర్యాలు పునర్ ప్రారంభం కావడంతో స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు స్థానిక ప్రజలు ఇట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకుని స్వామివారి దర్శనాలకు రాగలరని కోరడం జరిగింది.

## కాల్వలను సందర్శించిన ప్రభుత్వ విప్...



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా మన వార్త జిల్లా ప్రతినిధి మార్చి 03** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారజిపేట , గోలనుకొండ ప్రాంతాల్లోని కాల్వలను ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య మంగళవారం రోజు పరిశీలించారు. అశ్వా రావుపల్లి నుండి వచ్చే కాల్వల పరిస్థితిని స్వయంగా పరిశీలించి , శారజిపేట , గోలనుకొండ గ్రామాల చెరువులు నిండేలా అవసర మైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సాగునీటి సౌకర్యాల అభివృద్ధి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసు కుంటుందన్నారు. రెండు మూడు చోట్ల కాల్వలు మరమ్మతులు చేయడం ద్వారా నీటి ప్రవాహం సక్రమంగా జరుగు తుందన్నారు. వెంటనే మరమ్మతులు చేపట్టి కాల్వలను పునరుద్ధరించాలన్నారు.ఇలా చేయడంతో శారజిపేట , గోలనుకొండ గ్రామాల చెరువులు నిండి రైతులకు సాగునీరు అందుతుందని తెలిపారు. స్థానిక ప్రజా ప్రతినిధులు , రైతుల విజ్ఞప్తి మేరకు తక్షణ చర్యలు తీసుకుంటున్నామని , రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

## పండగ పూట విషాదం యువకుడు మృతి...



**చిన్న శంకరంపేట మార్చి 3( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం రుద్రారం గ్రామంలో హోలీ పండుగపూట విషాదం చోటుచేసుకుంది, గ్రామంలో అందరూ సంతోషంగా హోలీ పండుగను జరుపుకుంటుంటే ఆ ఇంట్లో మాత్రం తీరని విషాదం చోటుచేసుకుంది చేతికి అందిన కొడుకు ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన సంఘటన చిన్న శంకరంపేట మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది, స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం రుద్రారం గ్రామానికి చెందిన మహేందర్ (20) హోలీ పండుగను పురస్కరించుకొని ఉదయం తన మిత్రులతో కలిసి సంతోషంగా హోలీ సంబరాల్లో మునిగితేలారు అనంతరం తన మిత్రులతో చెరువులో స్నానం చేయడానికి వెళ్ళగా మహేందర్ ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు, విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఆసుపత్రికి తరలించారు, మృతిని తండ్రి నర్సింలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు.

## హోలీ పండుగ సంబరాలను జరుపుకున్న ఆటో డ్రైవర్ ఓనర్స్



**ఎల్లారెడ్డిపేట మార్చి :03 (మన వార్తా ప్రతినిధి)** హోలీ పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్న ఆటో డ్రైవర్ ఓనర్స్ ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలోని రంగులు జల్లుకుంటూ ఆటో డ్రైవర్లు ఆనందంతో పండగ సంబరాలను జరుపుకున్నారు ఆటోలు బాగా నడవాలని పిల్లాపాపలతో చల్లగా ఉండాలని పాడిపంటలు బాగుండాలని ప్రతి సంవత్సరానికి ఒకసారి వచ్చే ఈ పండుగను కన్నుల విందుగా జరుపుకుంటామని ప్రతి ఇంట్లో సుఖ సంతోషాలతో పిల్లాపాపలతో చల్లగా ఉండి మా ఆటోలు బాగా నడవాలని ఆటోడ్రైవర్లు ఇలా అన్నారు, ఇట్టి హోలీ పండుగలో భాగంగా ఆటో డ్రైవర్లు ఓనర్స్ పాల్గొని రంగులు జల్లుకొని ఆనందం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బొమ్మన వేణి రవి, కొండ దేవయ్య, నర్సింలు, సత్యం, కోల రాజు,ఎల్లం, రాజు, చింతల దిలీప్, తీగల దశరథం, బట్టు శంకర్, సాయి, బాల్రెడ్డి, సందీప్, గంగాధర్,జగదీష్, సాప మోహన్, మరియు తోటి డ్రైవర్సు ఓనర్స్ ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్నారు

## ప్రభుత్వ ప్రాద్భలంతో అటవీశాఖ అధికారులు పోడు రైతులను ఇబ్బంది పెడితే తిరుగుబాటు తప్పదు



**ములుగు జిల్లా మార్చ్ 3 మన వార్త ప్రతినిధి** బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి ప్రభుత్వ అండతో అటవీశాఖ అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని, పట్టాలున్నా గిరిజన పోడు రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి ఆగ్రహం వ్యక్తం చేశారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామంలో గిరిజన పోడు రైతులు ఎన్నో ఏళ్ళుగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న భూముల్లో అటవీశాఖ అధికారులు కందకాలు తీయడం మంచి పద్ధతి కాదని హెచ్చరించారు, ప్రజాపాలనని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల పోడు భూములపై ఫారెస్ట్ అధికారులతో దౌర్జన్యం చేపించడం సిగ్గుచేటు అని అన్నారు , స్థానిక మంత్రికి ఇంత జరుగుతుంటే కనపడటం లేదా అని ప్రశ్నించారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఖజ= గిరిజన రైతులకు పోడు పట్టాలిచ్చి గిరిజన రైతులకు న్యాయం చేశారని అన్నారు,ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పోడు భూములను గిరిజనుల నుండి ఫారెస్ట్ అధికారులతో లాక్కోవాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు, ఆదివాసీలను అటవీశాఖ అధికారులు, ఇబ్బంది గురిచేస్తే సహించేది లేదని హెచ్చరించారు, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అన్ని మాటలు చెప్పిన మంత్రి సీతక్క ఇప్పుడు ఎందుకు మాట్లాడడం లేదని,ఇప్పుడు గిరిజనులు కనపడడం లేదా అని దుయ్యబట్టారు,పోడు రైతులకు అండగా ఉంటామని గిరిజన రైతులు ఎవరూ ఆందోళన చెందొద్దని బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి అన్నారు

## ఘనంగా ప్రపంచ మన్యప్రాణి దినోత్సవం...

**-వన్యప్రాణులు మొక్కల సంరక్షణపై అవగాహన కల్పించిన అటవి శాఖ రేంజ్ అధికారి విద్యాసాగర్**

**రామాయంపేట మార్చి 3 ( మన వార్త ప్రతినిధి)** ప్రపంచ వన్యప్రాణి దినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్ జిల్లా రామాయంపేట రేంజ్ పరిధిలోని సాంఘిక సంక్షేమ కళాశాలలో విద్యార్థులకు వన్యప్రాణులు, ఔషధ మరియు సుగంధ మొక్కల ప్రాముఖ్యతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఎఈ సందర్భంగా అటవీ శాఖ అధికారులు మాట్లాడుతూ ప్రకృతి సమతుల్యతను కాపాడటంలో వన్యప్రాణులు, వనమూలికల పాత్ర అపారమైనదని కొనియాడారు. అంతరించిపోతున్న అరుదైన మొక్కలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నిత్య జీవితంలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలకు మన చుట్టూ ఉండే మొక్కలే దివ్యౌషధాలని, వాటిని గుర్తించి సంరక్షించాలని విద్యార్థులకు వివరించారు.ఆర్థికాభివృద్ధికి సుగంధ ద్రవ్యాల మొక్కల సాగు ఏ విధంగా దోహదపడుతుందో అవగాహన కల్పించారు.ఎవిద్యార్థులందరూ పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండాలని, మొక్కలు నాటాలని అధికారులు పిలుపునిచ్చారు.ఎఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# గజ్వేల్ ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు..

**–తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా కన్వీనర్ నీరుడి స్వామి...**

**గజ్వేల్, మార్చి 3, మన వార్త ప్రతినిధి** గజ్వేల్ లో చిన్నపిల్లల తో నీరుడి స్వామి ఆధ్వర్యంలో గజ్వేల్ పట్టణ ప్రజలకు అందరికీ హోలీ శుభాకాంక్షలు చెబుతూ,చిన్నపిల్లలఆధ్వర్యంలోజరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది చిన్న చిన్న మాటలతో వాళ్లు రంగులతో చిన్న చిన్న ముచ్చట్లతో చాలా సంతోషంవాళ్లతోనేఆడుకోవడం చాలా మంచి గా అనిపించింది రంగుల పండుగ మీ జీవితంలో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని కోరుకుంటున్నాను.ప్రేమ, స్నేహం, సౌహార్దంతో ఈ హోలీ మరింతరంగులమయం కావాలి.మీకు మీ కుటుంబ సభ్యులకు హృదయపూర్వక హోలీ శుభాకాంక్షలు అని తెలిపారు.



# ఎల్లారెడ్డిపేట మండలంలో ఘనంగా హోలీ సంబరాలు

**–హోలీ వేడుకల్లో ప్రజాప్రతినిధులు పోలీసులు జర్నలిస్టులు...**

**ఎల్లారెడ్డిపేట మార్చి 03: (మన వార్తా ప్రతినిధి)**ఎల్లారెడ్డిపేట మండలంలో మంగళవారం హోలీ పండగా సంబరాలు ఘనంగా జరిగాయి,చిన్నపిల్లలు మొదలు పెద్దల వరకు పోలీసులు జర్నలిస్టులు కార్యకర్తలు వివిధ పార్టీలకు వివిధ హోదాలలో ఉన్న నాయకులు ప్రజాప్రతినిధుల వరకు మహిళల ప్రజా ప్రతినిధులు సహితం కలిసి హోలీ పండగ సంబరాలు జరుపుకున్నారు, ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో పార్టీలకతీతంగా గాంధీ విగ్రహం నుండి గ్రామపంచాయతీ వరకు అక్కడ నుండి పోలీస్ స్టేషన్ వరకు కాంగ్రెస్ బి ఆర్ ఎస్ బిజెపి పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు మహిళ ప్రజాప్రతినిధులు సైతం రంగురంగుల కలర్లు చేత బట్టుకొని ఒకరినొకరు చల్లుకుని హోలీ సంబరాలు జరుపుకున్నారు, సంవత్సరానికి ఒకసారి వచ్చే హోలీ పండుగ సందర్భంగా శుభాకాంక్షలు చెప్పుకున్నారు, ఒకరినొకరు అలింగణం చేసుకొని హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు,మండల వ్యాప్తంగా హోలీ పండగాను కామ దహన వేడుకలు ఘనంగా జరిగాయి,హోలీ వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య మండల సర్పంచుల పోరం అధ్యక్షులు దొమ్మాటినరసయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఏఎంసి వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎలగందుల నరసింహులు ఉపసర్పంచ్ బందారపు బాల్రెడ్డి, సింగిల్ విండో మాజీ అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, నాయకులు బండారి బాల్రెడ్డి గుర్రాల రాజిరెడ్డి వంగ శ్రీకాంత్ రెడ్డి మెండే శ్రీనివాస్ యాదవ్, గంట బుచ్చాగౌడు మేగి నర్సయ్య నేవూరి వెంకట నరసింహారెడ్డి పందిళ్ళ పర్షరాములు గౌడ్ ఎడ్ల సందీప్, వడ్నాల ఆంజనేయులు బాధ గోపి శ్రీధర్ సందుపట్ల లక్ష్మారెడ్డి యమగోండ కృష్ణారెడ్డి పద్మా రెడ్డి జర్నలిస్టులు ఎల్లారెడ్డిపేట వార్డ్ సభ్యులు తదితరులు పాల్గొని హోలీ శుభాకాంక్షలు తెలుపుతున్నారు



# గజ్వేల్ లో ఘనంగా హోలీ పండుగ సంబరాలు



**గజ్వేల్ మార్చ్ 3 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో మంగళవారం హోలీ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు, చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు అందులో భాగంగా గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి హోలీ పండుగ వేడుకల్లో పాల్గొని కార్యకర్తలను ఉత్సాహపరిచారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ను అభివృద్ధి చేసే విధంగా కృషి చేస్తామని అలాగే గజ్వేల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని ప్రజా సంక్షేమం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సంక్షేమ పాలన కొనసాగిస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రతి ఒక్కరు అండగా ఉండాలని కోరారు, ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గజ్వేల్ జిల్లా ఆసుపత్రిలో అరుదైన శస్త్రచికిత్స



**–24 వారాల పరిమాణం గల గర్భాశయ ఫైబ్రైడ్ తొలగింపు...**

**గజ్వేల్, మార్చి 3 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ జిల్లా ఆసుపత్రి వైద్యులు మరో అరుదైన విజయాన్ని అందుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన 43 ఏళ్ల మహిళ గర్భాశయంలో పెరిగిన భారీ ఫైబ్రైడ్ (లియోమయోమా)ను శస్త్రచికిత్స ద్వారా విజయవంతంగా తొలగించారు. బాధిత మహిళ 24 వారాల గర్భం అంత పరిమాణం (సుమారు 13/11/10 సెంటీమీటర్లు) ఉన్న పెద్ద గర్భాశయ కణితతో బాధపడుతోంది. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ పర్యవేక్షణలో డాక్టర్ త్రివేణి, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ ప్రేమ్ కిషోర్, అనస్థీషియా నిపుణులు డాక్టర్ మైపాల్, డాక్టర్ సతీష్ కుమార్ మరియు నర్సింగ్ సిబ్బందితో కూడిన బృందం ఈ క్లిష్టమైన ఆపరేషన్ నిర్వహించి కణితను తొలగించారు. ఈ సందర్భంగా డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ మహిళల్లో గర్భాశయ ఫైబ్రైడ్లు సాధారణమే అయినా, ఇంత పెద్ద పరిమాణంలో ఉండటం అరుదని తెలిపారు. పొత్తికడుపులో నొప్పి, బరువుగా ఉండటం. తరచుగా మూత్ర విసర్జన మరియు వెన్నునొప్పి.సంతానలేమి లేదా పదేపదే గర్భస్రావాలు అవ్వడం, ఇలాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే ఆసుపత్రిని సంప్రదించాలని ఆమె సూచించారు. విజయవంతంగా ఆపరేషన్ చేసిన వైద్య బృందాన్ని సూపరింటెండెంట్ అభినందించగా, రోగి బంధువులు ఆసుపత్రి సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

# ఎం.పీ.పీ.ఎస్. బలరాం నగర్ స్కూల్ లో విద్యార్థులేఉపాధ్యాయులైన వేళ



**కల్వకుర్తి మార్చ్ 3 మన వార్తా ప్రతినిధి**కల్వకుర్తి పట్టణంలోని బలరాం నగర్ కాలనీలో ఉన్న ఎం.పీ.పీ.ఎస్. బలరాం నగర్ స్కూల్ లో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.పాఠశాలలో విద్యార్థులేఉపాధ్యాయులుగా మారి విద్యార్థులకు పాఠాలు బోధించడం జరిగింది.మంచి బోధనోపకరణాలతో ఆకర్షనీయంగా బోధన నిర్వహించడం జరిగిందని పాఠశాల స్కూల్ హెడ్ మాస్టర్ ఆర్.శ్రీనివాసులు తెలిపారు. పాల్గొన్నారు. ఎం.పీ.పీ.ఎస్. బలరాం నగర్ స్కూల్ లో ఒక్కరోజు పాఠశాల హెచ్.ఎం.గా కే.రమ్య. ఎం.ఈ. ఓ.గా కే.కార్తీక్ లు బాధ్యతలు నిర్వహించడంజరిగింది.అనంతరం ప్రతిభ కనబరిచిన నూతన ఉపాధ్యాయులకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ హెచ్.ఎం. శ్రీమతి ప్రసున. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి నసిమ పాఠశాల ఉపాధ్యాయులు ఏం.జ్యోతి. కే.పర్వతాలు. ఎం.ఉమాదేవి విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడుదాం: పొలాస నరేందర్ పిలుపు...



**వేములవాడ మార్చి 03 (మన వార్త )**రంగుల పండుగ హోలీని పురస్కరించుకుని ఉత్తర తెలంగాణ జిల్లాల బీసీ సాధికారిత సంఘం ఇంచార్జ్ పొలాస నరేందర్ బీసీ సోదర, సోదరీమణులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ హోలీ పండుగ ప్రతి బీసీ బిడ్డ జీవితంలో కొత్త వెలుగులు నింపాలని, సంబరాలమయం కావాలని ఆకాంక్షించారు. అదేవిధంగా, బీసీల ఆత్మగౌరవం కోసం, హక్కుల సాధన కోసం జరుగుతున్న ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.బీసీల పోరాటం ఎవరికీ వ్యతిరేకం కాదని, కేవలం జనాభా దామాషా ప్రకారం బడ్జెట్‌లో రావాల్సిన వాటా మరియు రిజర్వేషన్ల కోటా కోసమేనని ఆయన స్పష్టం చేశారు. రాజకీయంగా, విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాల్లో బీసీలకు రావాల్సిన న్యాయమైన వాటా దక్కే వరకు, రాజ్యాంగ ఫలాలు బీసీల నిష్పత్తి ప్రకారం అందే వరకు ఈ పోరాటం ఆగదని ధీమా వ్యక్తం చేశారు. బీసీల హక్కులు చట్టబద్ధంగా సాధించేందుకు జరుగుతున్న ఈ ఉద్యమంలో బీసీ బిడ్డలుగా పాల్గొనాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా బీసీ హక్కుల సాధన కోసం కదలిరావాలని పొలాస నరేందర్ కోరారు.

# వేములవాడలో పిచ్చి కుక్క బీభత్సం చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**–పూర్తిస్థాయిలో మెరుగైన వైద్యం అందిస్తాం. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు.....**

**వేములవాడ మార్చి 03 (మన వార్త )**వేములవాడ పట్టణంలో మంగళవారం ఉదయం పిచ్చి కుక్క స్వైర విహారం చేసి సుమారు 25 మందికి పైగా ప్రజలను కరిచి గాయపరిచిన ఘటన కలకలం రేపింది. పలు కాలనీలు, ప్రధాన వీధుల్లో సంచరించిన కుక్క దాడితో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. గాయపడిన వారిలో రాజన్న భక్తులు కూడా ఉన్నారు.గాయపడిన వారిని వెంటనే ఏరియా ఆసుపత్రికి తరలించగా, ప్రస్తుతం వారికి రేబీస్ నిరోధక టీకాలు మరియు అవసరమైన చికిత్స అందిస్తున్నారు. కొందరికి తీవ్ర గాయాలు కావడంతో ప్రత్యేక పర్యవేక్షణలో ఉంచినట్లు వైద్యులు తెలిపారు.విషయం తెలుసుకున్న వెంటనే మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కౌన్సిలర్లు ఆసుపత్రికి చేరుకుని బాధితులను పరామర్శించి. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ బాధితులకు పూర్తి స్థాయిలో వైద్యం అందేలా చర్యలు తీసుకున్నాం అని అన్నారు.మున్సిపల్ పరిధిలో కుక్కల బెడదను తగ్గించేందుకు 15 రోజుల క్రితమే 40 కుక్కలను ఏ.బి.సి కేంద్రానికి తరలించామని తెలిపారు. మరిన్ని కుక్కలను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించాం. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని తెలిపారు.ఈ ఘటన నేపథ్యంలో చైర్మన్ పుల్కం రాజు ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది పట్టణంలో ప్రత్యేక డ్రైవ్ చేపట్టి కుక్కల నియంత్రణ చర్యలను వేగవంతం చేశారు.



# కొత్త పదాలతో భాషా నైపుణ్యాలు పెరుగుతాయి




**–ఇస్మాలప్ప ప్రముఖ న్యాయవాది...**

**జహీరాబాద్, మార్చి 3 (మన వార్త):** విద్యార్థులు కొత్త పదాలను నేర్చుకోవడం ద్వారా తెలుగు, ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలు పెరుగుతాయని ప్రముఖ న్యాయవాది డి ఇస్మాలప్ప అన్నారు. హోతి కె బాలికల గురుకులంలో గత నెల 24 న ఈశ్వరి బాయి వర్ధంతి సందర్భంగా పాఠశాల విద్యార్థులకు మహనీయుల స్ఫూర్తి తో ముందుకు సాగాలి అనే శీర్షిక పై వ్యాస రచన పోటీలు నిర్వహించి, గెలిపొందిన విద్యార్థులకు నిఘంటువులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నిఘంటువులు చదవడం ద్వారా భాషా పరిజ్ఞానం పెరగడంతో పాటు, కొత్త పదాలను నేర్చుకోవడం ద్వారా తెలుగు, ఇంగ్లీష్ భాషా నైపుణ్యాలు పెరుగుతాయన్నారు. క్లిష్టమైన పదాల అర్థాలకు ఉపాధ్యాయులపై ఆధారపడకుండా, సొంతంగా నేర్చుకునే అలవాటు చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అంతటి ఉన్నత విద్యావంతులు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జర్నలిస్టులు శ్రీనివాస్, చందు కుమార్, గురుకులం మ్యాథ్స్ లెక్షరర్ నారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మా అనాథ వృద్ధాశ్రమంలో హోలీ పండుగ సంబరాలు





**మన వార్త ప్రతినిధి/ గంభీరావుపేట మార్చి 3** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని మా అనాథ వృద్ధాశ్రమంలో హోలీ పండుగ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఆశ్రమ నిర్వాహకులు నంది అవార్డు గ్రహీత మాజీ జెడ్పిటిసి మల్లు గారి నర్సాగౌడ్ ఆశ్రమ వృద్ధులతో కలిసి రంగులను చల్లుకుంటూ పండుగ జరుపుకున్నారు. కని పెంచిన వారికి దూరమైన ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వారితో కలిసి హోలీ పండుగ జరుపుకోవడం నా అదృష్టమని అన్నారు.. ఈ సంబరాలు వృద్ధులకు మానసిక ఉల్లాసాన్ని ఇచ్చాయని అన్నారు.

# హోలీ పండుగ సంబరాలు జరుపుకున్న సీనియర్ పాత్రికేయులు బండారి బాల్రెడ్డి



**ఎల్లారెడ్డిపేట మార్చి:03 (మన వార్తా ప్రతినిధి)** హోలీ సంబరాలను జరుపుకున్న సీనియర్ జర్నలిస్ట్ బండారి బాల్రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట ఆగన్నకు రంగులు పోస్తూ హోలీ పండగ సంబరాలను ఘనంగా ఎల్లారెడ్డిపేట పట్టణంలోని జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో బండారి బాల్రెడ్డి టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య మాట్లాడుతూ రంగులు చల్లుతూ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో పాడిపంటలతో ప్రజలు ఆనందంగా ఉండాలంటూ అదే విధంగా ప్రతి సంవత్సరం ఇదే మాదిరిగా హోలీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకోవాలని సీనియర్ పాత్రికేయులు బండారి బాల్రెడ్డి ఇలా అన్నారు ఎల్లారెడ్డిపేట పట్టణంలోని వివిధ పార్టీల నాయకులు పోలీస్ శాఖ అధికారులు తోటి విలేకరులకు ప్రత్యేకంగా హోలీ శుభాకాంక్షలు తెలియజేసిన సీనియర్ పాత్రికేయులు బండారి బాల్రెడ్డి

# దెందుకూరు గ్రామ తిరునాళ్ళ జాతర



**–అంకమ్మ మహాలక్ష్మమ్మ ముత్యాలమ్మ తిరునాళ్ళ రెండో రోజు జాతర...**

**–రెండో రోజు జాతర లో భాగంగా ప్రతిష్టాత్మకమైన జలబిందెల వేడుక...**

**–పాల్గొన్న గ్రామ సర్పంచ్, పెద్దలు, మహిళలు, భక్తులు...**

**మధిర మార్చి3( మన వార్త):**దెందుకూరు గ్రామం లో కొలువైయున్న శ్రీ అంకమ్మ మహాలక్ష్మమ్మ ముత్యాలమ్మ తల్లి తిరునాళ్ళ రెండో రోజు జాతరలో భాగంగా ఆలయ నిర్వాహకులు పెద్దలు అమ్మవార్లకు అత్యంత ప్రతిష్టాత్మకంగా జలబిందెల వేడుక నిర్వహించారు ఈ ముఖ్యమైన వేడుకలో భాగంగా దెందుకూరు గ్రామ ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో భక్తులు కొత్త ఐదు మట్టి కుండల్లో (బిందెల్లో) నదీ లేదా చెఱువు నుండి పవిత్ర జలాన్ని సేకరించి, ఆలయానికి ఊరేగింపు గా తీసుకువచ్చి ఆ జల బిందెలతో ఆలయం చుట్టూ ప్రదక్షిణలతో అమ్మవార్లకు అభిషేకం చేసి

## మర్కూక్ మండల వ్యాప్తంగా ఘనంగా హోలీ పండుగ సంబరాలు



**సిద్దిపేట జిల్లా, మార్చి 3, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో మంగళవారం హోలీ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా సంతోషాలతో నిర్వహించుకున్నారు, చిన్న పెద్ద తేడా లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు, అందులో భాగంగా హోలీ పండుగ సంబరాలలో పాల్గొన్న మండల మాజీ ఎంపీపీ పాండు గౌడ్,మాట్లాడుతూ అందరికీ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఈ హోలీ పండుగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, చెడుపై మంచి సాధించిన విజయమే హోలీ పండుగ అని ఈ పండుగ మండల వ్యాప్తంగా అందరూ సంతోషంగా జరుపుకోవడం సంతోషంగా ఉందని రాబోయే రోజుల్లో మరింతఉత్సాహంగా అన్నిపండుగలుజరుపుకోవాలని ఆకాంక్షించారు.

## మొలంగూర్ ప్యాసింజర్ ఆటో యూనియన్ ఎన్నిక



**– అధ్యక్షులుగా కన్నం సదానందం...**

**శంకరపట్నం:ఫిబ్రవరి03(మనవార్త ప్రతినిధి)** శంకరపట్నం మండలం మొలంగూర్ ఉమేష్ చంద్ర ప్యాసింజర్ ఆటో యూనియన్ నూతన కమిటీని సభ్యుల సమక్షంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులు గ్రామ సర్పంచ్ పూదరి రాజు,గౌరవ ఉపాధ్యక్షులు గాజుల మహేష్,మరియు గౌరవ సలహాదారులు మోరె శ్రీనివాస్,వావిలాల రాజు,నేరెళ్ల సంతోష్,పెంట సాంబయ్యల సమక్షంలో ఆటో యూనియన్ ప్రెసిడెంట్ గా కన్నం సదానందం,వైస్ ప్రెసిడెంట్ దాసారపు సమ్మయ్య,ప్రధాన కార్యదర్శి కాలేశి రాకేష్,కోశాధికారి రుస్తుం అలీ,ప్రచార కార్యదర్శి దాసారపు శ్యామ్,కార్యవర్గ సభ్యులుగా కాలేశి సమ్మయ్య,కల్లూరి శ్యాం కుమార్,గూళ్ళ శేఖర్,దాసారపు రాజ్ కుమార్,కాసార్ల యాదగిరి,నేరెళ్ల శ్రీకాంత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఖండం సదానందం మాట్లాడుతూ,, ప్యాసింజర్ ఆటో సోదరులకు ఎప్పుడు ఏ ఆపద వచ్చినా వారి వెంటే ఉంటూ వారి కష్టసుఖాల్లో పంచుకుంటానని తెలిపారు తన ఎన్నికకు సహకరించిన ఆటో యూనియన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

## జమ్మికుంట లో అంబరానంటిన హోలీ సంబరాలు..

**– బ్రదర్స్ టీం ఆధ్వర్యంలో రంగుల సందడి...**

**–హోరెత్తిన కళాశాల మైదానం...**

**జమ్మికుంట, మార్చి 03( మన వార్త ప్రతినిధి):**బ్రదర్స్ టీం ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల మైదానంలో రంగుల పండగ అంబరానశీటిశీది.హోలీ రంగుల పండగ శీతాకాలం ముగిసి,వసంతకాలం ప్రారంభానికి సంకేతంగా హోలీని జరుపుకుంటారు.చెడుపై మంచి విజయానికి ప్రతీకగా జరుపుకుంటారు.కులమత భేదాలు మరచి రంగులు చల్లుకుంటూ సోదరభావన్ని కొత్త ఆరంభాలను హోలీ పండుగ తెలియజేస్తుంది.హోలీ ప్రకృతి రంగులను,మనుషుల మధ్య సంతోషాన్ని పంచుతూ సామాజిక సామరస్యాన్ని పెంపొందిస్తుంది. ఈ లాంటి ప్రకృతి రంగుల హోలీ పండుగ పర్వదినాన్ని జమ్మికుంట లో మొదటిసారిగా బ్రదర్స్ టీం ఆధ్వర్యంలో హోలీ సందరాలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ ( దిలీప్),పట్టణ సీఐ రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై హోలీ వేడుకలను ప్రారంభించారు.ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల మైదానంలో సంప్రదాయ బద్ధంగా సహజ రంగులతో, డిజే పాటలతో రైన్ డ్యాన్స్,రంగుల జల్లులతో సందడి చేశారు.యువత, చిన్నా పెద్దా అనే తారతమ్యం లేకుండా కేరింతల తో నృత్యాలు చేస్తూ,ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఆప్యాయతను చాటుకుని హోలీ సంబరాలు సంతోషంగా జరుపుకున్నారు.మొదటిసారి ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడంతో ప్రజలందరు ఒకేచోట రంగోలి జరుపుకోవడంతో నూతన ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని నింపింది. ఈ కార్యక్రమములో బ్రదర్స్ టీం సభ్యులు,ప్రజలు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రభుత్వ విప్ ను కలిసిన వేములవాడ సబ్ డివిజన్ డీఎస్పీ...



**వేములవాడ మార్చి 03 (మన వార్త )**ఇటీవల వేములవాడ సబ్ డివిజన్ నూతన డీఎస్పీగా బదిలీపై వచ్చిన శ్రీనివాసులు మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పుష్పగుచ్చం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు..

## హోలీ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్రప్రభుత్వ విప్..



**వేములవాడ మార్చి 03 (మన వార్త )**రంగుల పండుగగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే హోలీ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.. మంగళవారం వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హోలీ వేడుకల్లో పాల్గొన్నారు..వారు మాట్లాడుతూ హోలీ పండుగ సాంప్రదాయాలు మన సంస్కృతిలో ఐక్యత, సౌభ్రాతృత్వం, ఆనందాన్ని ప్రతిబింబిస్తాయని ఆయన పేర్కొన్నారు.హోలీ అనేది చెడుపై మేలుకు గెలుపును సూచించే పర్వదినమని, ఈ పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, సుఖశాంతులు నింపాలని విప్ఆకాంక్షించారు. రంగులతో ఒకరినొకరు ఆహ్వానించుకుంటూ స్నేహభావాన్ని పంచుకునే ఈ వేడుక సమాజంలో సామరస్యాన్ని పెంపొందిస్తుందని అన్నారు..హోలీ కంటే ఒక రోజు ముందు మన ప్రాంతంలో కామ దహనం పురాణాల ప్రకారం హోలీక అనే రాక్షసి మరణించడం వలన పలు ప్రాంతంలో హోలీకా దహనమని మన ప్రాంతంలో కామ దహనం ను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు..ప్రజలు సురక్షితంగా, పర్యావరణహితంగా హోలీ వేడుకలను జరుపుకోవాలని సూచించారు.

## బీజేపీ కౌన్సిలర్ లను సన్మానించిన పార్టీ శ్రేణులు..

**– కేంద్ర ప్రభుత్వ నిధులతో జమ్మికుంటను అభివృద్ధి చేస్తాం...**

**–జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు...**



**జమ్మికుంట, మార్చి 03( మన వార్త ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపాలిటీలో నూతనంగా ఎన్నికైన బిజెపి కౌన్సిలర్లు శీలం శ్రీనివాస్, తూర్పాటి చందన –శంకర్, గుర్రం కావ్య–పరశురామ్ లను పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు మాట్లాడుతూ మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అనేక రకాల ప్రలోభాలకు గురిచేసి ఎన్నికల్లో గెలవడానికి ప్రయత్నించారని ఆరోపించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ కుట్రలను చేదించి జమ్మికుంట మున్సిపాలిలో నలుగురు బీజేపీ కౌన్సిలర్ గెలుపొందారని, అనేకమంది కొద్ది ఓట్లతో ఓడిపోయారని సంపత్ రావు తెలిపారు. గెలిచిన బిజెపి కౌన్సిలర్లు జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తారని అన్నారు. మున్సిపాలిటీల అభివృద్ధి కోసం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఇచ్చిన నిధులు తప్ప రాష్ట్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇచ్చిన పాపానా పోలేదని ఘాటుగా ఆరోపించారు. రాబోయే రోజుల్లో కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారం తో జమ్మికుంటను అన్ని రంగాల్లో ఆభివృద్ధి పరుస్తామని సంపత్ రావు పట్టణ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రస్తుత కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, బిజెపి మాజీ పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, ఇల్లందకుంట మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి,పల్లపు రవి, మోతే స్వామి, ఇటికాల సరూప, కొమ్ము అశోక్, బచ్చు శివకుమార్, కొండ్లె నాగేష్, లోకిని రాజేష్, నీలం కుమార్, కొండపర్తి ప్రవీణ్, అప్పల రవీందర్, యాంసాన్ని సమ్మయ్య, కన్నబోయిన బద్రి, దేవులపల్లి నవీన్, కుంభాల వెంకటరాజ్యం, ఇల్లందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ కళాకారుల ఐక్యతకు చిరునామా యెల్ల పోశెట్టి: రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు ప్రశంసలు



**–కరీంనగర్‌లో మిన్నంటిన ఉద్యమ గీతాల హోరు: కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టికి ఘన సన్మానం....**

**వేములవాడ మార్చి 03 (మన వార్త )**కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఫిలిం భవన్ వేదికగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉద్యమకారుల ఫోరం కృతజ్ఞత సదస్సు ముగింపు సమావేశం ఉత్సాహంగా జరిగింది. జిల్లా అధ్యక్షులు ఎక్కేటి సంజీవరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సుకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి సమాజానికి మరియు కళారంగానికి చేస్తున్న సేవలను గుర్తిస్తూ ఆయనను డాక్టర్ చీమ శ్రీనివాసరావు చేతుల మీదుగా ఆత్మీయంగా సత్కరించారు.ఽకళాకారులను ఏకం చేసి ఒక శక్తివంతమైన కళాబృందంగా తీర్చిదిద్దిన ఘనత యెల్ల పోశెట్టికే దక్కుతుందని ఈ సందర్భంగా వక్తలు కొనియాడారు. అనంతరం ఫోరం రాష్ట్ర, జిల్లా నాయకులు, మహిళా విభాగం ప్రతినిధులు ఆయనను పూలమాలలతో ముంచెత్తి అభినందనలు తెలిపారు. తనపై చూపుతున్న అభిమానానికి యెల్ల పోశెట్టి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంది అవార్డు గ్రహీత వెన్నమల్ల వెంకటేష్ బృందం ఆలపించిన అమరవీరుల గీతాలు మరియు ఉద్యమ పాటలు సభికులను ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ గుండేటి ఐలయ్య యాదవ్, పి. జ్యోతి రెడ్డి, వెంగళ భాస్కర్, జి.ఎస్. ఆనంద్, రజనీకాంత్, వివిధ జిల్లాల అధ్యక్షులు, కళాకారులు మరియు ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేములవాడలో కుక్కల స్వైర విహారం 25 మందికి గాయాలు బాధితులకు అండగా వార్డు కౌన్సిలర్ ఇప్పపుల మమత అజయ్



**వేములవాడ మార్చి 03 (మన వార్త )**వేములవాడ పట్టణంలో కుక్కల స్వైర విహారం స్థానికులను భయాందోళనలకు గురిచేస్తోంది. సోమవారం సాయంత్రం నుంచి మంగళవారం ఉదయం వరకు జరిగిన ఘటనల్లో సుమారు 25 మందికి పైగా వ్యక్తులపై వీధి కుక్కలు దాడి చేసినట్లు సమాచారం.ప్రధానంగా 22వ వార్డు మరియు పట్టణంలో ఉన్న బద్ది పోచమ్మ వీధి, అర్బన్ కాలనీ, సుభాష్ నగర్ ఏరియా, ధోబి ఘాట్, మార్కెట్ ఏరియా లలో ఈ దాడులు ఎక్కువగా చోటుచేసుకున్నాయి. స్థానికుల ప్రకారం, ఒక్కసారిగా వీధుల్లో గుంపులుగా తిరుగుతున్న కుక్కలు పాదచారులు, చిన్నారులపై దాడి చేయడంతో పలువురు గాయపడ్డారు.ఈ విషయం తెలిసిన వెంటనే 22వ వార్డు కౌన్సిలర్ ఇప్పపుల మమత అజయ్ తక్షణమే స్పందించారు. గాయపడిన వారిని వెంటనే తానే స్వయంగా ఆటోలో ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందేలా చర్యలు చేపట్టారు. బాధితులను పరామర్శించి, అవసరమైన వైద్యసహాయం అందేలా వైద్య సిబ్బందితో సమన్వయం చేశారు.అలాగే ఈ ఘటనపై ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు సమాచారం అందించినట్లు కౌన్సిలర్ తెలిపారు. సమస్య తీవ్రతను గుర్తించిన మున్సిపల్ కమిషనర్ స్పందించి, ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. పలు వార్డుల్లో కుక్కలను పట్టుకునే చర్యలు ప్రారంభించినట్లు అధికారులు వెల్లడించారు.భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కుక్కల నియంత్రణపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ అధికారులు హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా, పట్టణ ప్రజలు పిల్లలను బయటకు పంపేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పదంగా తిరిగే కుక్కలను వెంటనే అధికారులకు తెలియజేయాలని సూచించారు.

## రాపూరు ఘాట్ రోడ్డులో దారుణం: ప్రేమజంట ఆత్మహత్య



**నెల్లూరు,** ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. రాపూరు ఘాట్ రోడ్డుకు సమీపంలోని అడవిలో ఓ వివాహిత మహిళ, యువకుడు పురుగుల మందు తాగి అనంతరం చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. మృతులను ప్రసన్నకుమార్ (25), 24 ఏళ్ల వివాహితగా గుర్తించారు. స్థానికుల సమాచారం మేరకు ఇద్దరూ సోషల్ మీడియా ద్వారా పరిచయం అయ్యి ప్రేమలో పడ్డారని అనుమానం వ్యక్తమవుతోంది. కలిసి జీవించే పరిస్థితి లేకపోవడంతో ఈ దారుణానికి పాల్పడి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ ఘటనతో స్థానికంగా విషాద వాతావరణం నెలకొంది. పూర్తి వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది. పోలీసులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు.

## 'జెఫింగ్' ట్రెండ్ పరుగు మధ్యలో నడకతో ఫిట్‌నెస్‌కు కొత్త దారి



**డెస్క్,** కొద్దిదూరం పరుగెత్తగానే ఊపిరి అందకపోవడం, కండరాల నొప్పులు రావడం చాలా మందికి సహజమే. ఈ సమస్యలకు పరిష్కారంగా ఇప్పుడు 'జెఫింగ్' అనే సరికొత్త ఫిట్‌నెస్ విధానం ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందుతోంది. ఇది పరుగు మధ్యలో నియంత్రిత నడకను కలిపిన శిక్షణ పద్ధతి. దీని వల్ల స్టామినా పెరిగి, అలసట తగ్గి, గాయాల ప్రమాదం తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ పద్ధతిని ఒలింపిక్ స్థాయి రన్నర్ జెఫ్ గాలోవే ప్రాచుర్యంలోకి తీసుకువచ్చారు. నిర్ణీత సమయం పరుగెత్తి, ఆ తర్వాత కొద్దిసేపు చురుకుగా నడిచి మళ్లీ పరుగు మొదలుపెట్టడం ఈ విధానంలోని ముఖ్యాంశం. పరుగు మొదలుపెట్టిన వెంటనే ఇంటర్వెల్స్ పాటించడం వల్ల శరీరం అధిక ఒత్తిడికి గురికాకుండా క్రమంగా దూరం పెంచుకోవచ్చు. కొత్తగా ప్రారంభించే వారు 30 సెకన్లు పరుగు, 30 సెకన్లు నడకతో మొదలుపెట్టవచ్చు. మధ్యస్థ స్థాయి వారు మూడు నిమిషాల పరుగు తర్వాత ఒక నిమిషం నడకను అనుసరించవచ్చు. నడిచేటప్పుడు పూర్తిగా ఆగిపోకుండా, గుండె వేగం తగ్గకుండా చురుకుగా నడవడం అవసరం. స్నేహితులతో మాట్లాడగలిగేంత వేగంతోనే పరుగు కొనసాగించాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ పద్ధతి వల్ల కీళ్లు, కండరాలపై ఒత్తిడి తగ్గి, వ్యాయామం తర్వాత వచ్చే నొప్పులు తక్కువగా ఉంటాయి. కేలరీలు సమర్థవంతంగా దహనం అవడంతో బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. అనుభవజ్ఞులైన రన్నర్లు సైతం దీని ద్వారా సుదూర రేసులను వేగంగా పూర్తి చేస్తున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. పరుగును భారంగా కాకుండా ఆనందంగా మార్చుకోవడానికి జెఫింగ్ మంచి మార్గమని నిపుణులు అంటున్నారు. ఆరోగ్యంగా ఉండటానికి కేవలం కష్టపడటమే కాదు, తెలివిగా వ్యాయామం చేయడం కూడా ముఖ్యమని ఈ పద్ధతి స్పష్టం చేస్తోంది.

## కంటి నొప్పి: నిర్లక్ష్యం చేస్తే ప్రమాదమే




**డెస్క్,** కంటి నొప్పి సాధారణంగా అలసట, ఇన్ఫెక్షన్లు, గాయాలు లేదా ఎక్కువసేపు మొబైల్, టీవీ వాడకం వల్ల వస్తుంది. అయితే ఈ నొప్పి కంటికి సంబంధించినదా లేక మెదడుకు సంబంధించినదా అన్నది గుర్తించడం చాలా ముఖ్యం. చాలా మంది దీనిని సాధారణ తలనొప్పిగా భావించి నిర్లక్ష్యం చేస్తారు. కానీ కొన్ని సందర్భాల్లో ఇది తీవ్రమైన సమస్యకు సంకేతం కావచ్చు. ఆరోగ్య నిపుణుల ప్రకారం కంటి నొప్పి ఒక్కటే ఉంటే అది మెదడు సమస్య కావడం చాలా అరుదు. కానీ కంటి నొప్పితో పాటు నుదిటి నుంచి మెడ వరకు తీవ్రమైన తలనొప్పి, తరచూ తల తిరగడం, శరీరంలోని ఏదైనా భాగంలో తిమ్మిరి, పదేపదే వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. ఇవి మెదడులో వాపు, కణితి వంటి సమస్యలకు సంకేతాలు కావచ్చు. కంటి నొప్పిని నివారించడానికి కొన్ని సాధారణ జాగ్రత్తలు పాటించాలి. ప్రతి ఆరు నెలలకు ఒకసారి కంటి పరీక్ష చేయించుకోవడం మంచిది. మొబైల్ ఫోన్, టీవీ వాడకాన్ని పరిమితం చేయాలి. అవసరమైతే సరైన పవర్ ఉన్న కంటి అద్దాలు వాడాలి. విటమిన్ ఏ, సి, ఈ వంటి పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలి. కళ్లకు తగినంత విశ్రాంతి ఇవ్వడం చాలా ముఖ్యం. కంటి నొప్పి చిన్న సమస్యగా కనిపించినా, అది ఎక్కువకాలం కొనసాగితే లేదా తీవ్రమైతే నిర్లక్ష్యం చేయకూడదు. సమయానికి పరీక్షలు చేయించుకుంటే తీవ్రమైన సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స పొందవచ్చు. సరైన జీవనశైలి, కంటి సంరక్షణతో ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

## నిద్రతోనే రోగనిరోధక శక్తి బలోపేతం



**డెస్క్,** ఆరోగ్యకరమైన జీవనానికి నిద్ర ఎంతో ముఖ్యమని వైద్యులు చెబుతున్నారు. ముఖ్యంగా రోగనిరోధక శక్తి బలంగా ఉండాలంటే కంటి నిండా నిద్ర తప్పనిసరి. శరీరంలో సైటోకైన్లు అనే ప్రోటీన్లు వార్తాహరుల్లా పనిచేస్తూ రోగనిరోధక ప్రతిస్పందనను నియంత్రిస్తాయి. ఇంటర్ల్యూకిన్-1, ట్యూమర్ నెక్రోసిస్ ఫ్యాక్టర్ వంటి కొన్ని సైటోకైన్ల స్థాయిలు నిద్ర సమయంలో పెరుగుతాయి. ఇవి వాపు ప్రక్రియను నియంత్రించడంలో, ఇన్ఫెక్షన్లతో పోరాడటంలో కీలక పాత్ర పోషిస్తాయి. నిద్రలేమి ఉంటే వీటి ఉత్పత్తి తగ్గిపోవడంతో రోగనిరోధక వ్యవస్థ బలహీనపడే ప్రమాదం ఉంది. తెల్ల రక్తకణాల్లో ముఖ్యమైనవి టి-కణాలు. ఇవి శరీరాన్ని దాడి చేసే వైరస్లు, బ్యాక్టీరియాలను గుర్తించి వాటిని నిర్మూలించడంలో ప్రధాన పాత్ర పోషిస్తాయి. పరిశోధనల ప్రకారం, గాఢ నిద్ర టి-కణాల చురుకుదనాన్ని పెంచుతుంది. ఇన్ఫెక్షన్‌కు గురైన కణాలను వేగంగా గుర్తించి స్పందించే సామర్థ్యం నిద్రతో మెరుగుపడుతుంది. నిద్రలేమి కారణంగా ఈ ప్రతిస్పందన మందగించి జబ్బులు త్వరగా సోకే అవకాశం ఉంటుంది. అలాగే యాంటీబాడీలు శరీరాన్ని రోగకారక క్రిముల నుంచి రక్షించే ఆయుధాల్లాంటివి. వీటి సరైన ఉత్పత్తికి కూడా నిద్ర అవసరం. సరిపడా నిద్రపోతే శరీరం భవిష్యత్తులో వచ్చే ఇన్ఫెక్షన్లను ఎదుర్కొనేలా సిద్ధంగా ఉంటుంది. అందుకే రాత్రిళ్లు అర్ధరాత్రి వరకు టీవీ, మొబైల్ వినియోగం తగ్గించి త్వరగా నిద్రపోవడం మంచిది. పెద్దవారికి రోజుకు సాధారణంగా 7 నుంచి 9 గంటల నిద్ర అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. అయితే అతిగా 9-10 గంటలకు మించి నిద్రపోవడం కూడా ఆరోగ్యకరం కాదు. ఎక్కువసేపు పడుకున్నప్పటికీ అలసటగా అనిపిస్తే గాఢనిద్ర లోపించిందనే సూచన కావచ్చు. కాబట్టి సమయానికి నిద్రపోయి, సమయానికి లేవడం అలవాటు చేసుకుంటే రోగనిరోధక శక్తి బలపడటంతో పాటు ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది.

## తమలపాకుతో ఆరోగ్య రహస్యాలు




**డెస్క్,** భారతీయ సంస్కృతిలో తమలపాకులకు ప్రత్యేక స్థానం ఉంది. పూజలు, వివాహాలు, శుభకార్యాలు ఏవైనా తమలపాకులు తప్పనిసరిగా వాడుతారు. అయితే మతపరమైన ప్రాధాన్యంతో పాటు ఆరోగ్య ప్రయోజనాలు కూడా వీటిలో దాగి ఉన్నాయి. సహజసిద్ధమైన యాంటీబాక్టీరియల్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ గుణాలు తమలపాకుల్లో సమృద్ధిగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. భోజనం తర్వాత తమలపాకులు నమలడం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. వీటిలో ఉండే పోషకాలు జీర్ణవ్యవస్థను బలపరచి అజీర్ణం, గ్యాస్, మలబద్ధకం, ఉబ్బరం, ఆమ్లత్వం వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. అందుకే పూర్వం నుంచి పెద్దలు భోజనం అనంతరం తమలపాకు తీసుకునే అలవాటు పాటిస్తున్నారు. రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేయడంలో కూడా తమలపాకులు సహాయపడతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. మధుమేహం ప్రమాదాన్ని తగ్గించడంలో ఇవి ఉపయుక్తంగా ఉంటాయని నిపుణులు పేర్కొంటున్నారు. అదనంగా, అల్సర్ వంటి జీర్ణవ్యవస్థ సంబంధిత సమస్యల నివారణలో కూడా ఇవి తోడ్పడతాయి. నోటి దుర్వాసన సమస్యకు తమలపాకు సహజ పరిష్కారంగా పనిచేస్తుంది. నోటిలో హానికరమైన బ్యాక్టీరియా పెరుగుదలను తగ్గించి దుర్వాసనను తొలగిస్తుంది. సహజ మౌత్ ఫ్రెషనర్‌లా పనిచేస్తుంది. పంటి నొప్పి, చిగుళ్ల రక్తస్రావం వంటి సమస్యల నివారణలో కూడా తమలపాకులు ఉపయోగకరంగా ఉంటాయి. వీటిలో ఉన్న విటమిన్ సి చిగుళ్లను బలపరుస్తుంది. తమలపాకులలో ఉండే టానిన్లు వంటి పదార్థాలు శరీరంలోని విషాలను బయటకు పంపడంలో సహాయపడతాయి. రోగనిరోధక శక్తిని పెంచి జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటి సాధారణ సమస్యల నుంచి రక్షణ కల్పిస్తాయి. కాబట్టి సమతుల్యంగా, వైద్యుల సూచనల మేరకు తమలపాకులను ఆహారంలో భాగం చేసుకుంటే ఆరోగ్యానికి మేలు చేకూరుతుందని నిపుణులు సూచిస్తున్నారు.

# పసిడి తగ్గుదల వెండి పది వేల పతనం




**హైదరాబాద్** దేశీయ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు గణనీయంగా తగ్గుముఖం పట్టాయి. అంతర్జాతీయ స్థాయిలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నప్పటికీ దేశంలో మాత్రం పసిడి ధరల్లో స్పష్టమైన తగ్గుదల కనిపించడం కొనుగోలుదారులకు ఊరటనిచ్చింది. ముఖ్యంగా పెళ్లిళ్ల సీజన్ నేపథ్యంలో ఈ తగ్గుదల వినియోగదారులకు అనుకూల పరిణామంగా భావిస్తున్నారు. హైదరాబాద్ మార్కెట్‌లో 22 క్యారెట్ల బంగారం ధర తులానికి రూ. 2,350 మేర తగ్గి రూ. 1,56,300 వద్ద ట్రేడవుతోంది. అలాగే 24 క్యారెట్ల పసిడి ధర 10 గ్రాములకు రూ. 2,580 తగ్గి రూ. 1,70,510కు చేరింది. గత రెండు రోజులుగా వరుసగా పెరిగిన ధరలు ఒక్కసారిగా తగ్గడంతో వ్యాపార వర్గాలు కూడా జాగ్రత్తగా మార్కెట్‌ను పరిశీలిస్తున్నాయి. వెండి ధరల్లో మరింత భారీ మార్పు నమోదైంది. కిలో వెండి ధర ఏకంగా రూ. 10,000 తగ్గి ప్రస్తుతం రూ. 3.15 లక్షల వద్ద ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ బంగారం ధర ఔన్సుకు 5,400 డాలర్లను దాటిన తర్వాత తిరిగి 5,330 డాలర్ల వద్దకు చేరింది. అలాగే వెండి ధర కూడా 95 డాలర్ల నుంచి 88 డాలర్లకు పడిపోయింది. అంతర్జాతీయ అనిశ్చితి, ముడి చమురు ధరల మార్పులు, ప్రధాన దేశాల ఆర్థిక విధానాలు, పెట్టుబడిదారుల వ్యూహాల్లో మార్పులు వంటి అంశాలు బంగారం, వెండి ధరలపై ప్రభావం చూపుతున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. ఉదయం తర్వాతి ట్రేడింగ్ ధోరణిని బట్టి ధరల్లో మరిన్ని హెచ్చుతగ్గులు చోటుచేసుకునే అవకాశముందని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ధరలు తగ్గిన నేపథ్యంలో ఆభరణాల కొనుగోలుకు ఆసక్తి పెరుగుతుందని వ్యాపారులు భావిస్తున్నారు. అయితే అంతర్జాతీయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని వినియోగదారులు జాగ్రత్తగా నిర్ణయం తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. పొందవచ్చని పేర్కొంది. ఈ పథకం కింద కనీసం రూ. 25,000 నుంచి గరిష్ఠంగా రూ. 25 లక్షల వరకు రుణం తీసుకోవచ్చు. తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించేందుకు మూడేళ్ల వరకు సౌకర్యవంతమైన కాలపరిమితి

# 100 డాలర్ల దిశగా ముడి చమురు





**న్యూఢిల్లీ** అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో బ్యారెల్ ధర 100 డాలర్లను తాకే అవకాశముందని ఆర్థిక వర్గాలు అంచనా వేస్తున్నాయి. యుద్ధ ప్రభావం, సరఫరా అంతరాయాల భయం, సముద్ర మార్గాల్లో ఉద్రిక్తతలు వంటి కారణాలతో చమురు ధరలు ఎగబాకుతున్నాయి. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి పరిసరాల్లో నెలకొన్న పరిస్థితులు ప్రపంచ మార్కెట్లను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ప్రపంచ చమురు సరఫరాలో సుమారు ఐదో వంతు ఈ జలసంధి మార్గం ద్వారానే రవాణా అవుతుంది. ఈ మార్గంపై ఉద్రిక్తతలు పెరిగితే సరఫరాకు ఆటంకం కలగవచ్చనే భయం ఉంది. గతంలో రష్యా□ఉక్రెయిన్ యుద్ధ సమయంలో కూడా చమురు ధరలు 120 డాలర్ల వరకు చేరిన విషయం గుర్తుండాలి. ఆ తర్వాత కొంత తగ్గినప్పటికీ, ప్రస్తుత పరిస్థితులు మళ్లీ ధరలను పెంచేలా చేస్తున్నాయి. భారత్ వంటి దిగుమతులపై ఆధారపడే దేశాలపై ఈ ప్రభావం ఎక్కువగా ఉండనుంది. మన దేశం రోజుకు సుమారు 55 లక్షల బ్యారెళ్ల ముడి చమురును వినియోగిస్తోంది. ఇందులో దాదాపు 20 లక్షల బ్యారెళ్లు హోర్ముజ్ మార్గం ద్వారానే వస్తున్నాయి. బ్యారెల్ ధర ఒక్క డాలర్ పెరిగినా సంవత్సరానికి ప్రభుత్వం మీద సుమారు 13 వేల కోట్ల రూపాయల అదనపు భారం పడుతుందని నిపుణులు చెబుతున్నారు. ధరలు 100 డాలర్ల స్థాయికి చేరితే దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు లీటరుకు రూ. 10 వరకు పెరిగే అవకాశం ఉందని విశ్లేషణలు సూచిస్తున్నాయి. ఇంధన ధరల పెరుగుదలతో ద్రవ్యోల్బణం మరింత పెరగడంతో పాటు ప్రస్తుత ఖాతా లోటు కూడా విస్తరించే ప్రమాదం ఉంది. గత ఏడాది భారత్ సుమారు 160 బిలియన్ డాలర్ల విలువైన ముడి చమురును దిగుమతి చేసుకుంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దేశంలో 76 రోజులకు సరిపడా వ్యూహాత్మక నిల్వలు ఉన్నాయని వెల్లడించింది. ఇదిలా ఉండగా ఓపెక్ దేశాలు ఉత్పత్తి పెంచితే మార్కెట్‌పై ఒత్తిడి కొంత తగ్గే అవకాశముందని ఆర్థిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మొత్తం పరిస్థితులు ఎలా మారుతాయన్నదే రాబోయే రోజుల్లో చమురు ధరల దిశను నిర్ణయించనుంది.

# ఎగుమతులపై యుద్ధ ప్రభావం




**న్యూఢిల్లీ** పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తతలు అంతర్జాతీయ వాణిజ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ముఖ్యంగా ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్త పరిస్థితులు, అమెరికా సంయుక్త రాష్ట్రాలు జోక్యంతో మరింత క్లిష్టంగా మారాయి. ఈ పరిణామాల ప్రభావం భారత ఎగుమతులపై స్పష్టంగా కనిపిస్తోంది. యూరప్‌కు వెళ్లే సరుకుల రవాణా మార్గాలు భద్రతా కారణాల వల్ల సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. సాధారణంగా భారత్ నుంచి యూరప్‌కు సరుకులు రెడ్ సీ, సూయెజ్ కాలువ మార్గం గుండా ప్రయాణిస్తాయి. అయితే ఈ ప్రాంతాల్లో భద్రతా ముప్పు పెరగడంతో అనేక అంతర్జాతీయ నౌకాయాన సంస్థలు ఆ మార్గాన్ని తాత్కాలికంగా తప్పించుకుంటున్నాయి. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి పరిసరాల్లో ఉద్రిక్తతలు అధికంగా ఉండటంతో సముద్ర రవాణాపై అనిశ్చితి నెలకొంది. దీంతో చాలా నౌకలు ఇప్పుడు ఆఫ్రికా ఖండం దక్షిణ అంచున ఉన్న కేప్ ఆఫ్ గుడ్ హోప్ చుట్టూ తిరిగి ప్రయాణిస్తున్నాయి. ఇది సంప్రదాయ మార్గంతో పోలిస్తే వేల నాటికల్ మైళ్ల దూరం ఎక్కువ. ఫలితంగా ప్రయాణ సమయం సాధారణంగా 10 నుంచి 20 రోజుల వరకు పెరిగింది. ఈ మార్పు వల్ల సముద్ర రవాణా ఖర్చులు 40 నుంచి 50 శాతం వరకు పెరిగినట్లు వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. ఇంధన వినియోగం, నౌక సిబ్బంది ఖర్చులు, బీమా ప్రీమియంలు, యుద్ధ ప్రమాద ఛార్జీలు వంటి అంశాలు కూడా పెరిగాయి. ఈ అదనపు భారాన్ని నౌకాయాన సంస్థలు నేరుగా ఎగుమతిదారులపై మోపుతున్నాయి. ఉదాహరణకు నావా శెవా పోర్ట్ నుంచి ఉత్తర యూరప్‌కు ఒక 20 అడుగుల కంటెయినర్‌ను పంపేందుకు గతంలో 1,200 నుంచి 1,800 డాలర్ల మధ్య ఖర్చయ్యేది. ప్రస్తుతం అదే కంటెయినర్‌కు 2,500 డాలర్లకు పైగా వ్యయం అవుతోంది. ఈ పరిస్థితి భారత ఎగుమతిదారులకు పెద్ద సవాల్‌గా మారింది. సరుకులు ఆలస్యంగా చేరడంతో ఒప్పందాల గడువులు తప్పిపోతున్నాయి. స్థిర ధరల ఒప్పందాలపై పనిచేసే ఎగుమతిదారులు పెరిగిన ఖర్చును భరించలేక నష్టాలను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా బాస్మతి బియ్యం, వ్యవసాయ ఉత్పత్తులు, తయారీ రంగ సరుకుల ఎగుమతుల్లో ఇబ్బందులు అధికంగా కనిపిస్తున్నాయి. ప్రపంచ కంటెయినర్ వాణిజ్యంలో కీలకమైన రెడ్ సీ మార్గం దెబ్బతినడంతో సరుకు కొరత, ధరల పెరుగుదల వంటి ప్రభావాలు ప్రపంచవ్యాప్తంగా కనిపిస్తున్నాయి. ఈ ఉద్రిక్తతలు కొనసాగితే రవాణా వ్యయాలు మరింత పెరిగే అవకాశం ఉందని, తద్వారా భారత ఎగుమతుల పోటీ సామర్థ్యం దెబ్బతినే ప్రమాదం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ఐఫోన్ 17ఈ మార్కెట్‌లోకి



**ముంబై** ప్రపంచ స్మార్ట్‌ఫోన్ రంగంలో అగ్రగామిగా నిలిచిన ఆపిల్ తన కొత్త శ్రేణిని విస్తరిస్తూ ఐఫోన్ 17ఈ ను అధికారికంగా విడుదల చేసింది. తక్కువ ధరలో ఆధునిక సౌకర్యాలతో ఐఫోన్ అనుభూతిని అందించాలనే లక్ష్యంతో ఈ నమూనాను రూపొందించినట్లు సంస్థ తెలిపింది. భారత మార్కెట్‌లో 256 జీబీ మోడల్ ధర రూ. 64,900గా, 512 జీబీ మోడల్ ధర రూ. 84,900గా నిర్ణయించారు. మార్చి 11 నుంచి విక్రయాలు ప్రారంభం కానున్నాయి. నలుపు, తెలుపు, మృదువైన గులాబీ రంగుల్లో ఇది అందుబాటులో ఉంటుంది. ఈ ఫోన్‌లో సంస్థ రూపొందించిన అత్యాధునిక ఏ19 చిప్‌సెట్‌ను వినియోగించారు. మూడు నానోమీటర్ల సాంకేతికతతో రూపొందిన ఈ ప్రాసెసర్ వేగవంతమైన పనితీరును అందిస్తుందని కంపెనీ పేర్కొంది. అయితే ప్రధాన నమూనాతో పోలిస్తే ఇందులో నాలుగు కోర్ గ్రాఫిక్స్ యంత్రాంగం మాత్రమే ఉంది. ఆరు దశాంశం ఒక అంగుళాల ఒలెడ్ తెర, పాత తరహా నాచ్ రూపకల్పన, అరవై హెర్ట్జ్ రిఫ్రెష్ రేటు వంటి లక్షణాలు ఇందులో ఉన్నాయి. ఫోటోగ్రఫీ పరంగా వెనుక భాగంలో 48 మెగాపిక్సెల్ ప్రధాన కెమెరా అందించారు. నాలుగు కే స్పష్టతతో దృశ్యాలను చిత్రీకరించవచ్చు. ముందుభాగంలో 12 మెగాపిక్సెల్ స్వీయ చిత్ర కెమెరా ఉంది. ఒక్కసారి ఛార్జ్ చేస్తే 26 గంటల వరకు వీడియో వీక్షణ సౌకర్యం లభిస్తుందని సంస్థ వెల్లడించింది. ఇదే శ్రేణిలో ఉన్న ఐఫోన్ 17 తో పోలిస్తే కొన్ని తేడాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ప్రధాన నమూనాలో డైనమిక్ ఐలాండ్ రూపకల్పన, 120 హెర్ట్జ్ రిఫ్రెష్ రేటు, 12 జీబీ మెమరీ వంటి అధిక సౌకర్యాలు ఉంటే, 17ఈలో ఎనిమిది జీబీ మెమరీ మాత్రమే ఉంది. అలాగే ద్వంద్వ కెమెరా అమరిక బదులుగా ఒక్క కెమెరానే అందించారు. సాధారణ వినియోగదారులు, సామాజిక మాధ్యమాలు, సందేశాల పంపకం, సాధారణ ఫోటోల కోసం ఫోన్ ఉపయోగించే వారికి ఇది అనుకూల ఎంపికగా భావిస్తున్నారు. అయితే అధిక సామర్థ్యంతో గేమింగ్ చేయాలనుకునే వారు లేదా అత్యుత్తమ దృశ్య అనుభవం కోరుకునే వారికి ఇతర ఉన్నత నమూనాలు మెరుగైన ఎంపికగా ఉండవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. బ్రాండ్ విలువ, దీర్ఘకాలిక సాఫ్ట్‌వేర్ నవీకరణలు కోరుకునే వారికి ఈ ఫోన్ సమతుల్య ఎంపికగా నిలుస్తుందని మార్కెట్ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

## ఓటీటీలోకి 'విత్ లవ్' స్ట్రీమింగ్ ఎక్కడంటే..?




**చెన్నై** ఇటీవల థియేటర్లలో విడుదలై ప్రేక్షకులను ఆకట్టుకున్న క్యూట్ రొమాంటిక్ కామెడీ చిత్రం 'విత్ లవ్' ఇప్పుడు ఓటీటీ వేదికలోకి రాబోతోంది. థియేటర్లలో మంచి స్పందన అందుకున్న ఈ సినిమా డిజిటల్ రిలీజ్ కోసం ఎదురుచూస్తున్న ప్రేక్షకులకు చిత్ర బృందం శుభవార్త తెలిపింది. ఈ చిత్రానికి సంబంధించిన డిజిటల్ హక్కులను ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్ భారీ ధరకు సొంతం చేసుకుంది. ఈ సినిమా మార్చి 6 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కానుందని మేకర్స్ ప్రకటించారు. తమిళంతో పాటు తెలుగు, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో కూడా ఈ సినిమా అందుబాటులోకి రానుంది. 'టూరిస్ట్ ఫ్యామిలీ' చిత్రంతో దర్శకుడిగా గుర్తింపు పొందిన అభిషన్ జీవింత్ ఈ సినిమాతో హీరోగా వెండితెరకు పరిచయం అయ్యాడు. ఆయన సరసన మలయాళ నటి అనస్వర రాజన్ హీరోయిన్‌గా నటించి ప్రేక్షకులను మెప్పించింది. ఈ చిత్రానికి మదన్ దర్శకత్వం వహించారు. బ్లైండ్ డేట్‌లో కలిసిన సత్య, మనీషా అనే ఇద్దరు యువకులు ఒకే స్కూల్‌లో చదివినట్లు తెలుసుకోవడం, ఆ తర్వాత వారి స్కూల్ రోజుల జ్ఞాపకాలు, అప్పటి క్రష్‌లు, స్నేహాలు గుర్తు చేసుకుంటూ సాగిన కథ ప్రేక్షకులకు మంచి అనుభూతిని కలిగించింది. కేవలం 7 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు సాధించి బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఇప్పుడు ఓటీటీలో కూడా ఇదే స్థాయి ఆదరణ పొందుతుందా అన్నది ఆసక్తికరంగా మారింది.

## లావణ్యత్రిపాఠి 'సతీ లీలావతి' వాయిదా కొత్త రిలీజ్ డేట్ త్వరలో..!




**హైదరాబాద్** మెగా కోడలు లావణ్య త్రిపాఠి ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'సతీ లీలావతి' విడుదల వాయిదా పడింది. మలయాళ నటుడు దేవ్ మోహన్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రానికి తాతినేని సత్య దర్శకత్వం వహిస్తున్నారు. ఆనంది ఆర్ట్ క్రియేషన్స్ సమర్పణలో దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్‌పై నాగమోహన్ నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే చివరి దశకు చేరుకుంది. మొదటగా ఈ చిత్రాన్ని మార్చి 6న విడుదల చేయాలని మేకర్స్ నిర్ణయించారు. అయితే విడుదలకు సమీపిస్తున్న సమయంలో కొన్ని అనూహ్య పరిణామాలు చోటుచేసుకోవడంతో విడుదలను వాయిదా వేయాల్సి వచ్చిందని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. త్వరలోనే కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామని నిర్మాతలు వెల్లడించారు. చిత్రబృందం విడుదల చేసిన ప్రకటనలో సాంకేతిక కారణాల వల్ల నిర్ణయించిన తేదీన సినిమా విడుదల చేయడం సాధ్యంకాలేదని, ప్రేక్షకుల అంచనాలకు అనుగుణంగా ఎలాంటి రాజీ లేకుండా చిత్రాన్ని సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు. క్వాలిటీ విషయంలో రాజీ పడకుండా మరింత మెరుగైన రూపంలో సినిమాను తీసుకురావాలని భావిస్తున్నట్లు తెలిపారు. కామెడీ ఎంటర్టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాలో నరేష్, వీటీవీ గణేష్, సప్తగిరి, మొట్టా రాజేంద్రన్, జాఫర్ సాదిక్, జోషి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కుటుంబ ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుని కథను మలిచినట్లు చిత్ర వర్గాలు చెబుతున్నాయి. పెళ్లి తర్వాత లావణ్య త్రిపాఠి నటిస్తున్న తొలి చిత్రం కావడంతో ఈ సినిమాపై అభిమానుల్లో ప్రత్యేక ఆసక్తి నెలకొంది. ఇప్పటికే విడుదలైన ప్రచార కంటెంట్‌కు మంచి స్పందన రావడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. విడుదల వాయిదా వార్త అభిమానులను కొంత నిరాశకు గురి చేసినప్పటికీ, క్వాలిటీ కోసం తీసుకున్న నిర్ణయమని మేకర్స్ చెప్పడంతో కొత్త రిలీజ్ డేట్ కోసం సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు

## భారత్ ఇంగ్లండ్ సెమీస్‌కు వర్షం ముప్పు

### మ్యాచ్ రద్దయితే టీమిండియా అవుట్!




**ముంబై** టీ20 ప్రపంచకప్ 2026 కీలక దశకు చేరుకుంది. ఎల్లుండి ముంబైలోని వాంఖడే స్టేడియంలో భారత్, ఇంగ్లండ్ మధ్య సెమీ ఫైనల్ మ్యాచ్ జరగనుంది. అయితే ఈ కీలక పోరుకు వర్షం ముప్పు పొంచి ఉండటం అభిమానుల్లో ఆందోళన కలిగిస్తోంది. ఒకవేళ మ్యాచ్ వర్షం కారణంగా పూర్తిగా రద్దయితే టీమిండియా ఫైనల్ అవకాశాలు కోల్పోయే ప్రమాదం ఉంది. ఐసీసీ నిబంధనల ప్రకారం సెమీ ఫైనల్ మ్యాచ్‌కు ఒక రోజు రిజర్వ్ డే ఉంటుంది. గురువారం మ్యాచ్ జరగకపోతే శుక్రవారం రిజర్వ్ డేలో ఆట నిర్వహిస్తారు. మ్యాచ్ రోజున అదనంగా 90 నిమిషాలు, రిజర్వ్ డే రోజున 120 నిమిషాల అదనపు సమయం ఇవ్వబడుతుంది. కనీసం 5 ఓవర్ల మ్యాచ్ అయినా నిర్వహించేందుకు అధికారులు ప్రయత్నిస్తారు. అయితే వర్షం కారణంగా మ్యాచ్ పూర్తిగా జరగకపోతే సూపర్ 8 దశలో గ్రూప్ పాయింట్ల ఆధారంగా ఫైనల్‌కు అర్హత నిర్ణయిస్తారు. ఈ పరిస్థితి భారత్‌కు ప్రతికూలంగా మారనుంది. సూపర్ 8లో ఇంగ్లండ్ తమ గ్రూప్‌లో మూడు మ్యాచ్‌లను గెలిచి టాప్‌లో నిలిచింది. మరోవైపు భారత్ రెండు విజయాలతో తమ గ్రూప్‌లో రెండో స్థానంలో నిలిచింది. దీంతో మ్యాచ్ పూర్తిగా రద్దయితే ఇంగ్లండ్ జట్టే ఫైనల్‌కు చేరుతుంది. ఇక మరో సెమీ ఫైనల్‌లో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ జట్లు కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో తలపడనున్నాయి. ఒకవేళ రెండు సెమీ ఫైనల్స్ కూడా వర్షం కారణంగా రద్దయితే దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్ జట్లు ఫైనల్‌లో తలపడే అవకాశం ఉంది. గత రెండు టీ20 ప్రపంచకప్‌లలో భారత్□ఇంగ్లండ్ సెమీ ఫైనల్ పోరు ప్రత్యేకంగా నిలిచింది. 2022లో జరిగిన సెమీస్‌లో భారత్ ఓటమి పాలవగా, ఆ టోర్నీలో ఇంగ్లండ్ టైటిల్ గెలిచింది. 2024లో మాత్రం భారత్ సెమీస్‌లో ఇంగ్లండ్‌పై గెలిచి చివరికి ట్రోఫీని కైవసం చేసుకుంది. దీంతో ఈసారి జరగబోయే సెమీస్‌పై అభిమానుల్లో మరింత ఉత్కంఠ నెలకొంది.

## సెమీఫైనల్ సమరం ఇంగ్లండ్‌పై భారత్‌కు ఆ రెండే బలం: గవాస్కర్




**ముంబై** టీ20 ప్రపంచకప్ 2026లో భాగంగా భారత్, ఇంగ్లండ్ మధ్య జరగనున్న సెమీఫైనల్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగుతుందని భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డారు. అయితే జస్‌ప్రీత్ బుమ్రా వంటి అద్భుతమైన బౌలర్ జట్టులో ఉండటం, అలాగే బ్యాటింగ్ ఆర్డర్‌లో ఉన్న ఫ్లెక్సిబిలిటీ కారణంగా భారత్‌కు స్వల్ప ఆధిక్యం ఉందని ఆయన పేర్కొన్నారు. ఎల్లుండి ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగే ఈ కీలక పోరు ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఇరు జట్లూ అన్ని విభాగాల్లో బలంగా ఉన్నాయని గవాస్కర్ పేర్కొన్నారు. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో రెండూ సమానంగా ఉన్నాయని, అందుకే ఈ మ్యాచ్ హోరాహోరీగా సాగుతుందని ఆయన అన్నారు. ఇంగ్లండ్ జట్టులోని కొంతమంది ఆటగాళ్లు ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో ఆడిన అనుభవం కలిగి ఉండటంతో భారత పిచ్‌లపై వారికి మంచి అవగాహన ఉందని చెప్పారు. నాకౌట్ మ్యాచ్‌ల ఒత్తిడిని ఎదుర్కొనే అనుభవం కూడా వారికి ఉండటం వల్ల ఈ మ్యాచ్ మరింత ఆసక్తికరంగా మారనుందని వివరించారు. భారత జట్టుకు మరో ముఖ్యమైన బలం బ్యాటింగ్ ఆర్డర్‌లోని ఫ్లెక్సిబిలిటీ అని ఆయన తెలిపారు. ముఖ్యంగా తిలక్ వర్మ స్మార్ట్ క్రికెట్ ఆడగలడని, పరిస్థితులకు అనుగుణంగా తన ఆటను మార్చుకునే సామర్థ్యం అతనికి ఉందని గవాస్కర్ ప్రశంసించారు. అవసరమైతే నంబర్ 3లోనూ, లేకపోతే 5 లేదా 6వ స్థానంలోనూ బ్యాటింగ్ చేయగల సామర్థ్యం అతనికి ఉందని అన్నారు. వెస్టిండీస్‌తో జరిగిన మ్యాచ్‌లో సంజూ శాంసన్‌పై ఒత్తిడి తగ్గించేలా అతను ఆడిన తీరు చాలా గొప్పదని పేర్కొన్నారు. తిలక్ వర్మలాంటి ఆటగాళ్లు జట్టులో ఉండటం భారత్‌కు పెద్ద బలం అని గవాస్కర్ అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో ఇంగ్లండ్ కెప్టెన్ జోస్ బట్లర్‌ను తేలిగ్గా తీసుకోవద్దని గవాస్కర్ హెచ్చరించారు. ఈ టోర్నీలో అతను పెద్దగా రాణించకపోయినా అతను చాలా ప్రమాదకరమైన బ్యాటర్ అని చెప్పారు. ఒక్కసారి ఫామ్ అందుకుంటే మ్యాచ్‌ను ఒంటరిగా మలుపుతిప్పగల సామర్థ్యం బట్లర్‌కు ఉందని ఆయన వివరించారు. అందుకే అతని వికెట్‌ను తొందరగా తీసుకోవడం భారత్‌కు చాలా ముఖ్యమని సూచించారు. గతంలో కూడా భారత్, ఇంగ్లండ్ మధ్య జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లు ఎంతో ఉత్కంఠభరితంగా సాగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మరోసారి ఈ రెండు బలమైన జట్లు తలపడుతుండటంతో ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఈ పోరును ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సెమీఫైనల్ మ్యాచ్‌లో ఎవరు పైచేయి సాధిస్తారో అన్న ఉత్కంఠ మరింత పెరిగింది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com